
సాక్షి 24|7

తూర్పుగోదావరి

గురువారం 4-1-2018

- ఏజెన్సీ మండలాలు : 7
- పంచాయతీలు : 120
- రెవెన్యూ గ్రామాలు : 692
- ఏడు మండలాల జనాభా : 2,18,385
- వ్యక్తి ఆవాసాలు : 39223
- గిరిజన జనాభా : 156880
- ఏజెన్సీలో రోడ్డు లేని గ్రామాల సంఖ్య : 170

జడ్డంగి నుంచి గొబ్బిలి మడుగు వరకు ప్రమాదకరంగా ఉన్న కచ్చా రహదారి



ఏజెన్సీలో కుగ్రామాల్లో రోగులకు దిక్కవుతున్న డోలీలు




రాళ్లూ, రప్పలే బాటలు

- కడతేరని గిరిజనుల కష్టాలు
- గ్రామాల్లో రహదారుల అనుసంధానం సుదూరం
- ఐటీడీఏ పరిధిలో 170 గ్రామాలకు రహదారులు లేని దుస్థితి
- అనధికార లెక్కల ప్రకారం 400 గ్రామాలుండొచ్చని అంచనా
- వైద్య, విద్య, సంక్షేమ కార్యక్రమాలు అందని పరిస్థితి
- పిట్టల్లా రాలిపోతున్న గిరిజనం
- పట్టించుకోని పాలకులు
- గిరిజనులకు చూపని రహ'దారి'

- వివరాలు 2లో

కో..ఢీలా..



ఇదిగో ఈ కోడి తెగ సంబర పడిపోతోంది...
తెల్లారకముందే కొక్కొరోకో అంటూ
కూత కూసేస్తోంది.
రెపరెపమని రెక్కలు ఆడిస్తూ ఆకాశంలో
విహరించేస్తోంది.
కనిపించిన కోళ్ల దగ్గర 'విన్నారా'
అంటూ వసపిట్టలా వాగేస్తోంది.
కొత్త సంక్రాంతి కొంగొత్తగా చూస్తోంది...
పుట్టి... బుద్ధెరిగి ఇదే మొదటి పండుగకదా అందుకే..
ఎగిరెగిరి గంతులేస్తోంది...'పోటీ'తత్వం ఇంకా
వంటపట్టినట్టు లేదు.
ఎన్ని సం...'కోత'లు చూడలేదు...
సీనియర్లమైన మాకు తెలుసు.
ఇంతకీ ఈ సంబడమెందుకనా..
పందెం పోటీలు వద్దని హైకోర్టు కన్నెర్ర చేసినందుకు...
ఆ మాట ఈ కొత్తతరం కోళ్ల చెవిలో
వేయడంతో ఒకటే అలజడి
పోలీసు బాస్‌లు ఈ మాటలు ఎన్నిసార్లు వల్లెవేయలేదు
చట్టాలు చేసేవారి కనుసైగల మధ్యనే ఢీ అంటే ఢీ
'కొని' తెచ్చు'కొంటున్న' కృత్రిమ ఆవేశంతో
'పుంజు'కుంటూ తెగిపడిన కంఠాలెన్నో..
హెచ్చరికల మధ్య ఓడి'పోతున్న' మూగ జీవాలెన్నో...

(కో...'ఢీ'లా... ప్రత్యేక కథనం) 16లో...

చోరీకి వచ్చి.. చంపేశాడు



- మౌజన్ ఫారూఖ్ హత్యకేసులో నిందితుడి అరెస్టు
- వేలిముద్రల ఆధారంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులు

-3లో

తప్పటడుగులు



- అంతా హడావుడి నిర్ణయాలే
- డీఎస్సీ ప్రకటనపై ఆదినుంచీ గందరగోళమే
- అయోమయం, ఆందోళనలో నిరుద్యోగులు

-6లో

ఎదురుచూపులే మిగిలాయి



పింఛన్ ఎప్పుడు ఇస్తారని స్థానిక ప్రజా ప్రతినిధులను నిలదీస్తున్న మహిళలు

- జన్మభూమి సభల్లో ప్రకటించని పింఛన్ మంజూరు లబ్ధిదారుల వివరాలు
- పింఛన్ ఇస్తామని చెప్పడంతో తరలివచ్చిన వృద్ధులు, వికలాంగులు
- మీకు పింఛన్ వస్తుందంటూ నోటిమాటతో చెబుతున్న ప్రజా ప్రతినిధులు
- ఉగాది నుంచి పంపిణీ చేస్తామని ఊరడింపు
- జిల్లాలో పింఛన్ దరఖాస్తులు 52 వేలు
- మంజూరైన పింఛన్లు 38 వేలు

సాక్షి, రాజమహేంద్రవరం:

నూతన సంవత్సర వేళ పింఛన్ వస్తుందని ఎదురు చూసిన పండుటాకులు, వికలాంగులు, వితంతువులకు నిరాశే మిగిలింది. తహసీల్దార్ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, జన్మభూమి కమిటీ, స్థానిక ప్రజాప్రతినిధులకు పలుమార్లు దరఖాస్తులు ఇచ్చిన అర్హులు పింఛన్ కోసం జన్మభూమి సభలకు వచ్చారు. రేషన్‌కార్డులు, పింఛన్లు జన్మభూమి సభల్లో పంపిణీ చేస్తామన్న సీఎం చంద్రబాబు ప్రకటనతో వచ్చిన వారికి మొండిచేయే మిగిలింది. అసలు పింఛన్ వచ్చిందా? రాలేదా? అనే విషయం కూడా సభల్లో ప్రకటించకపోవడంతో వారిలో నిరాశను నింపింది. జిల్లాలో 4,92,112 పింఛన్లు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నారు. ఇందులో 2,22,951 వృద్ధాప్య, 1,92,570 వితంతు, 63,054 వికలాంగ, 9,665 చేనేత, 3,872 కల్లుగీత కార్మికులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.

దరఖాస్తులు 52 వేలు.. మంజూరు 38 వేలు

ఈ ఏడాది పింఛన్ల కోసం

- మిగతా 2లో

ఎదురుచూపులే మిగిలాయి

▶ మొదటి పేజీ తరువాయి

వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత, కల్లుగీత కార్మికుల నుంచి 52 వేల దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం నియోజకవర్గానికి రెండు వేల చొప్పున 38 వేల పింఛన్లు మంజూరు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. 52 వేల మందిలో 38 వేల మందికే పింఛన్లు వచ్చే అవకాశం ఉంది. అయితే జన్మభూమి సభల్లో పింఛన్ల ఎవరికి వచ్చాయి? ఎవరికి రాలేదు? అన్న వివరాలు అధికారులు వెల్లడించడంలేదు. పింఛన్ ఇస్తారని చెప్పిన మేరకు సభకు వచ్చిన వృద్ధులు, వికలాంగులకు స్థానిక ప్రజా ప్రతినిధులు 'మీకు పింఛన్ వచ్చింది, ఇప్పుడు ఇవ్వర 'ని చెబుతున్నారు. ఎప్పుడు ఇస్తారని దరఖాస్తుదారులు ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు.

తెలుగు సంవత్సరం నుంచి పంపిణీ..!

తమకు వస్తుందో? రాదో? తెలియని నేపథ్యంలో పింఛన్ దరఖాస్తు దారులకు ఉగాది నుంచి పింఛన్లు ఇస్తామని జన్మభూమి సభల్లో ప్రజా ప్రతినిధిలు చెబుతున్నారు. 'ఇంగ్లిష్ సంవత్సరం మన సంప్రదాయం కాదు. అందుకే దేవాలయాల్లో సీఎం చంద్రబాబు నూతన సంవత్సర వేడుకలు జరపకూడదని ఆదేశాలు జారీ చేశారు. పింఛన్లు కూడా తెలుగు సంవత్సరం ప్రారంభమవుతున్న ఉగాది రోజున పంపిణీ చేస్తాం' అని ఊరడిస్తున్నారు. చేసేదేమీ లేక వృద్ధులు, వికలాంగులు ఉసూరుమంటూ వెనుదిరుగుతున్నారు.

పింఛన్ ఉగాదికి ఇస్తామంటున్నారు..

ఏడాది కిందట మా వారు చనిపోయారు. ఆయనకు వృద్ధాప్య పింఛన్ మంజూరైందన్నారు. ఆయన పోవడంతో నేను దరఖాస్తు చేసుకున్నాను. జన్మభూమి సభలో పింఛన్ ఇస్తామని చెప్పారు. ఇప్పుడేమో పింఛన్ మంజూరైందని, ఉగాదికి ఇస్తామని చెబుతున్నారు.

– ఆకుల కాంతం, రాజమహేంద్రవరం.

11న ప్రకటిస్తాం.. మార్చి నుంచి ఇస్తాం

జిల్లాలో నూతనంగా 52 వేల మంది పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 38 వేల పింఛన్లు మంజూరయ్యాయి. జన్మభూమిలో కొత్త దరఖాస్తులు వస్తున్నాయి. ఆన్‌లైన్ చేసి, పరిశీలన తర్వాత అర్హులను ఎంపిక చేస్తాం. వారి జాబితాను ఈ నెల 11వ తేదీన ప్రకటిస్తాం. మార్చి నెల నుంచి కొత్తవారికి పింఛన్ నగదు పంపిణీ చేస్తాం.

– ఎస్.మల్లిబాబు, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ

రాళ్లూ, రప్పలే బాటలు

సాక్షి ప్రతినిధి, కాకినాడ:

ఏజెన్సీలో రహదారుల అనుసంధానం జరగడం లేదు. ఏజెన్సీ అభివృద్ధి కోసమని ఏటా రూ.వందల కోట్లు ఖర్చు పెడుతున్నా గిరిజన గ్రామాలకు రహదారుల సమస్య మాత్రం తీరడం లేదు. దీంతో ఆరోగ్య, ఇతరత్రా అత్యవసర సేవలు అందకుండా పోతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం రంపచోడవరం ఏజెన్సీ పరిధిలో 170 గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాల్లేవు. అనధికార లెక్కల ప్రకారమైతే 400 గ్రామాల వరకు ఉండొచ్చని అంచనా. గిరిజనులు ఇప్పటికీ రాళ్ల బాటనే ఆశ్రయిస్తున్నారు. వైద్యం కోసం డోలీలపైనే ఆధారపడుతున్నారు. ఈ క్రమంలో సకాలంలో వైద్యం అందక మార్గమధ్యలో మృత్యువాత పడుతున్నారు. ఎన్నాళ్లైలెనా ఈ పరిస్థితుల్లో మార్పు రావడం లేదు. గిరిజనుల కష్టాలు తీరడం లేదు.

ఏజెన్సీ చూస్తే చూడముచ్చటగా ఉంటుంది. చుట్టూ కొండలు...ఆహ్లాదపరిచే జలపాతాలు...పర్యాటకుల మదిని దోచుకునే ప్రకృతి సోయగాలు...ఇలా చెప్పుకుంటూపోతే అనేకం ఉన్నాయి. అందుకనే పర్యాటకుల తాకిడి రోజురోజుకీ పెరుగుతూనే ఉంది. కానీ, ఆ దిశగా గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందడం లేదు. ఎవరో విసిరేసినట్టుగా గ్రామాలన్నీ దిక్కులేనివిగా ఉండిపోతున్నాయి. ఏజెన్సీలో ప్రధానమైన మండల కేంద్రాలు తప్ప మిగతా కుగ్రామాలను పాలకులు కనీసం పట్టించుకోవడం లేదు. అభివృద్ధి ఏదైనా జరిగితే అది మండల కేంద్రాలకే పరిమితమవుతోంది. గ్రామాల దరిచేరడం లేదు. మిగతా అభివృద్ధి కార్యక్రమాల పక్కన పెడితే కనీస సౌకర్యమైన రహదారులు నోచుకోని పరిస్థితి నెలకొంది.

ఏజెన్సీలో ఇదీ పరిస్థితి...

రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో ఏడు ఏజెన్సీ మండలాలున్నాయి. వాటిలో 120 పంచాయతీలతోపాటు 692 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. శివారు గ్రామాలకైతే లెక్కే లేదు. ఏజెన్సీ ఏడు మండలాల్లో 39,223 ఎస్టీ ఆవాసాలున్నాయి. వీటిలో 2 లక్షల 18 వేల 385 మంది ఉంటున్నారు. వీరిలో లక్షా 56 వేల 880 మంది గిరిజనులే ఉన్నారు. అధికారిక లెక్కల ప్రకారం 170 గ్రామాలకు కనీస రహదారి సౌకర్యమే లేదు. ఇక రహదారుల అనుసంధానం ఊహాజనితంగా మారింది. 500 జనాభా ఉన్న గ్రామాలొకటి, 300 జనాభా ఉన్న గ్రామాలు రెండు, 250 జనాభా ఉన్న గ్రామాలు 15, 200లోపు జనాభా ఉన్న గ్రామాలు 123 ఉన్నాయి. ఇక, సబ్ ప్లాన్ ఏరియాలో 50 నుంచి 300 లోపు జనాభా ఉన్న గ్రామాలు 16 ఉన్నాయి. ఇవన్నీ అధికార లెక్కల్లో పేర్కొన్నవి. కానీ, అనధికారికంగా ఈ సంఖ్య 400 వరకూ ఉండొచ్చని తెలుస్తోంది. దీంతో రహదారే గిరిజనుల గ్రామాల ప్రధానమైన సమస్యగా పరిణమించింది.



మారేడుమిల్లి మండలం గుడిసె గ్రామానికి వెళ్లే కచ్చా రహదారి

రహదారుల్లేక అందని సేవలు...

గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో వారికెటువంటి సేవలూ అందడం లేదు. విద్య, వైద్య, సంక్షేమ కార్యక్రమాలు గిరిజనుల చెంతకు కనీసం చేరడం లేదు. అక్కడికి వైద్యులు సంగతి పక్కనపెడితే కనీసం వైద్య సిబ్బంది కూడా వెళ్లడం లేదు. దానికి సరైన రహదారి లేకపోవడమే కారణం. రాళ్లదారిలో వెళ్లలేక కిందనే ఉండిపోతున్నారు. వైద్య సిబ్బంది మాదిరిగానే ఉపాధ్యాయులు రెగ్యులర్‌గా వెళ్లలేకపోతున్నారు. తమ కష్టాలు కూడా చూడాలి కదా అనే ధోరణికి వైద్య, విద్య సిబ్బంది వచ్చేశారు. దీంతో అక్షరాస్యత, ఆరోగ్య పరిస్థితులు మెరుగు పడటం లేదు. చిన్నరోగం వస్తే చాలు పాడెక్కే పరిస్థితి నెలకుంది. అక్కడున్న పరిస్థితుల దృష్ట్యా గిరిజనుల్లో ప్రధానంగా రక్తహీనత సమస్య ఎక్కువగా ఉంటోంది. అన్నీ నివేదికలు ఇదే చెబుతున్నాయి. ఈ సమస్య పరిష్కారం కావాలంటే పౌష్టికాహారం అందించాలి. కానీ రహదారి సౌకర్యం లేక పౌష్టికాహారం ఊసే గిరిజన గ్రామాల్లో కనిపించడం లేదు. ఫలితంగా చిన్నపాటి రోగానికే చనిపోతున్న పరిస్థితి నెలకుంది. రోగం వస్తే బయటికి వెళ్లలేక ఇంటిలోనే మగ్గిపోతున్నారు. కొన్నికొన్నిచోట్ల డోలీలు, తదితర వాటిపై వెళ్తున్నా అప్పటికే పరిస్థితి చేయి దాటిపోయి మార్గమధ్యంలోనే మృతి చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల కారణంగానే గత మూడేళ్ల కాలంలో 50 మంది విద్యార్థులు, 1350 మంది వరకు శిశువులు, 50 మంది వరకు గర్భిణులు, బాలింతలు చనిపోయారు. కాళ్లవాపు వ్యాధితో 16 మంది, అంతుచిక్కని వ్యాధితో చాపరాయిలో 16 మంది మృతి చెందారు. ఇవన్నీ వెలుగు చూసినవి. వెలుగులోకి రాని చావులెన్నో గిరిజనులకే తెలియాలి.

పట్టించుకోని పాలకులు

టెక్నాలజీ అభివృద్ధి చెందుతోంది. అధునాతన పరికరాలున్నాయి. పర్వతాలకే రోడ్డేసే పరిస్థితి వచ్చేసింది. అంతెత్తున కనిపించే గిరిజన గ్రామాలకు మాత్రం రోడ్లు వేయలేకపోతున్నారు. కొన్నిచోట్ల కచ్చా రోడ్లు వేసినా వాటిని ప్రధాన రహదారులకు అనుసంధానం చేయడం లేదు. గిరిజనుల కోసం రూ. వందల కోట్లు ఖర్చు పెడుతున్నట్టు సర్కార్ లెక్కలు చెబుతోంది. ఏటా వందలాది చావులు సంభవిస్తున్నా పాలకులకు చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు. ఈ పరిస్థితి ఎందుకొస్తుందన్న ప్రాథమిక విషయాన్ని గుర్తించడం లేదు. రహదారుల్లేక ఇదంతా జరుగుతుందని తెలిసినా తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. కనీసం రహదారుల్లేని గ్రామాల కోసం ప్రతిపాదనలు కూడా తయారు చేయడం లేదు. దీన్నిప్రకారం గిరిజనులపై సర్కార్ ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

గ్రామాల అభివృద్ధి 'గుడా'తోనే సాధ్యం

జోనల్, చైర్మన్ క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ:

గ్రామాల అభివృద్ధి గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీతో సాధ్యమవుతుందని గుడా చైర్మన్ గన్ని కృష్ణ పేర్కొన్నారు. బుధవారం నగర కార్పొరేషన్ కార్యాలయంలో గుడా చైర్మన్ క్యాంపు కార్యాలయం, జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ గుడా పరిధిలోని రాజమహేంద్రవరం, కాకినాడ కార్పొరేషన్లు, పెద్దాపురం, సామర్లకోట, పిఠాపురం, గొల్లప్రోలు పంచాయతీ పరిధిలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 2,184 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. రెండు కార్పొరేషన్ల పరిధిలో 1000 చదరపు మీటర్లలోపు కట్టడాలకు కార్పొరేషన్ అనుమతి సరిపోతుందని, 1000 చదరపు మీటర్లు దాటిన వాటికి గుడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 300 చదరపు మీటర్లు దాటితే గుడా అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. జోనల్ కార్యాలయంలో సాయంత్రం 3 గంటల నుంచి 7 గంటల వరకూ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పంతం రజనీశేష సాయి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైఎస్సార్‌సీపీ సిటీ, రూరల్ కో ఆర్డినేటర్లు రౌతు సూర్యప్రకాశరావు, ఆకుల వీర్రాజు, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కమిషనర్ విజయ రామరాజు, ఆర్యాపురం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకర్రావు, కార్పొరేటర్లు గుత్తుల మురళీధరరావు, బొంతా శ్రీహరి, మజ్జి నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.



గుడాకార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా విలేకరులతో మాట్లాడుతున్న గుడా చైర్మన్ గన్నికృష్ణ

చోరీకి వచ్చి.. చంపేశాడు



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న అర్బన్ జిల్లా ఎస్పీ రాజకుమారి, చిత్రంలో నిందితుడు మణిరత్నం (ముసుగులో ఉన్న వ్యక్తి)



నిందితుడి నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు

- మౌజన్ ఫరూఖ్ హత్యకేసులో నిందితుడి అరెస్టు
- వేలిముద్రల ఆధారంగా నిందితుడిని పట్టుకున్న పోలీసులు
- మరో చోరీ కేసులో నిందితుడి నుంచి సొత్తు స్వాధీనం

రాజమహేంద్రవరం రూరల్: రాష్ట్రంలో సంచలనం కలిగించిన లాలాచెరువులోని నూరాని మసీదులో మౌజన్ మహ్మద్ ఫరూఖ్ హత్య కేసులో అనంతపురం జిల్లా గుంతకల్లు శ్రీలంకకాలనీకి చెందిన ఆరుముగం మణిరత్నం అలియాస్ మణి అలియాస్ రాజుని అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి మసీదులో, ప్రకాశంనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుడిలో చోరీకి పాల్పడ్డ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ కార్యాలయంలో అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి బుధవారం విలేకరుల వెల్లడించారు.

గత ఏడాది డిసెంబరు 29న లాలాచెరువులోని నూరానీ మసీదులో అర్ధరాత్రి సమయంలో నిద్రపోతున్న మౌజన్‌గా మహ్మద్ ఫరూఖ్(67) అనే వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు కర్రతో తలపై కొట్టి చంపారు. మసీదులోకి ప్రవేశించి డిబ్బీలోని డబ్బులు దొంగిలించి, నిప్పు అంటించి ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి బొమ్మూరు పోలీస్‌స్టేషన్‌లో క్రైం నెంబరు 418/2017 యు/ఎస్ 448,302,436,153–ఎ(బి)(2)అండ్ 379 ఐపీసీ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నేరస్థలం వద్ద దొరికిన వేలిముద్రలు, ఇతర ఆధారాలు ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు నిమిత్తం ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఓ బృందం మౌజన్ ఫరూఖ్ స్వగ్రామం బీహార్ పంపారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఏబీసీడీ అవార్డు పొందిన అధికారులను పిలిపించి దర్యాప్తు ముమ్మరం చేయించారు. దీనిలో భాగంగా ప్రకాష్‌నగర్ ఎస్సై నాయకత్వంలోని రాజమహేంద్రవరం పోలీసు బృందం ఈ కేసులో లభ్యమైన వేలిముద్రల ఆధారంగా నిందితుడు ఆరుముగం మణిరత్నంను అనంతపురం జిల్లా ఉరవకొండ గ్రామంలోని బస్టాండ్ సమీపంలో గుంతకల్లు, కనిగిరి పోలీసుల సహాయంతో అదుపులోకి తీసుకున్నారు.

మణి ఇతడి భార్య, తల్లిదండ్రులు చనిపోవడంతో తనకున్న కొద్దిపాటి సామాన్లు తీసుకుని రాజమహేంద్రవరం బర్మాకాలనీలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చాడు. వారు ఇతడి గురించి తెలిసి నిరాకరించడంతో పక్కనే ఉన్న వేరే ఆసామి వద్ద తన వస్తువులను రూ.200 తాకట్టుపెట్టి అవి తీసుకుని వెళ్లిపోతూ గతేడాది నవంబర్ 22న విద్యుత్‌కాలనీలో ఎవరూ లేని సమయంలో వినాయకుని గుడి వద్దకు వచ్చి పక్కనే ఉన్న గునపంతో తాళం పగులగొట్టి హుండీలోని నోట్లు, చిల్లర, గర్భగుడిలో ఉన్న వెండివస్తువులు చోరీ చేశాడు. వాటిని రోడ్డుకు అవతల వైపు ఉన్న తోటలో పాతిపెట్టి అనంతపురం జిల్లా గుత్తి వెళ్లిపోయాడు. దీనిపై రాజమహేంద్రవరం ప్రకాష్‌నగర్‌పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.

దాచిన వస్తువుల కోసం వచ్చి...

గత ఏడాది డిసెంబరు 28న మణిరత్నం గుడిలో చోరీ చేసి దాచిన వెండి వస్తువులను తీసుకుని ఖర్చు పెట్టుకోవడానికి రాజమహేంద్రవరం వచ్చాడు. లాలాచెరువుకి వెళ్లి అక్కడ గల బ్రాందీషాప్‌లో మద్యం తాగి, స్పిన్నింగ్‌మిల్లు పక్కన ఉన్న వీధిలోకి నడుచుకుంటూ వెళ్లి అక్కడ మసీదులో చోరీ చేసేందుకు వెళ్లాడు. అక్కడ వరండాలో పడుకుని ఉన్న మౌజన్ మహ్మద్ ఫరూఖ్‌ను తన వెంట తీసుకు వెళ్లిన సర్వేకర్రతో కొట్టి, అతను చనిపోయాడనుకుని జేబులో గల తాళాలు తీసుకుని, మసీదులోపలికి ప్రవేశించి హుండీలు పగలగొట్టి అందులో డబ్బులు దొంగిలించాడు. ఎవరికీ అనుమానం రాకుండా అక్కడ ఉన్న కార్పెట్లను తగలబెట్టి బయటకు వచ్చే సమయంలో పొగ బయటకు రాకుండా తలుపులు దగ్గరగా వేశాడు. వెళుతూ వెళుతూ మౌజన్ కర్రతో కొట్టి చంపి అక్కడి నుంచి అనంతపురం జిల్లా గుంతకల్లు ప్రాంతానికి పారిపోయాడని ఎస్పీ రాజకుమారి తెలిపారు. నిందితుడిని విచారించిన అనంతరం ఈ హత్యకేసులో, ప్రకాష్‌నగర్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కాలనీ వినాయకుడి గుడి చోరీకేసులో అతడిని అరెస్టు చేసి రూ.1.25లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపుతామన్నారు. మసీదులో కార్పెట్లు కాలడంతో పొగ ఖురాన్, ఇతర గ్రంథాలకు వ్యాపించిందే తప్ప కాలలేదని, ఏసీ కొద్దిగా కాలిందని తెలిపారు. ముద్దాయిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులకు రివార్డు ఇవ్వడం జరగుతుందని ఎస్పీ రాజకుమారి తెలిపారు. విలేకరుల సమావేశంలో రంపచోడవరం ఏఎస్పీ నయీమ్‌అస్మి, అర్బన్ జిల్లా ఏఎస్పీ రజనీకాంత్‌రెడ్డి, తూర్పుమండల డీఎస్పీ యు.నాగరాజు, ఇతర డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు బానిసై....

నిందితుడు ఆరుముగం మణిరత్నం అనంతపురం జిల్లా గుంతకల్లులోని శ్రీలంకకాలనీ. ఇతడు ఐదోతరగతి చదువుకుని 16ఏళ్ల వయస్సులోనే చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఇతడిపై అనంతపురం జిల్లా గుంతకల్లు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెండు హత్యకేసులు నమోదయ్యాయి. ఒకటి స్నేహితుడిని బండరాయితో కొట్టి చంపి రూ.600 తీసుకుని పోయిన సంఘటన, రాంబాబుఅ నే వ్యక్తి రిస్ట్‌వాచీ, సెల్‌ఫోన్, కొంత నగదు కోసం హత్య చేసిన సంఘటనలు ఉన్నాయి. భార్య చనిపోయిన తరువాత ఆమె చావుకు మరొకరిని అనుమానంతో వారింటిని కాల్చివేసిన సంఘటన కూడా ఉంది. అంతేకాకుండా కాసారపురంలో పోలీస్‌స్టేషన్ పరిధిలో గుడిలో చోరీకి పాల్పడిన సంఘటనలు ఉన్నాయి.



మహారాష్ట్ర భక్తులతో రత్నగిరికి చేరిన స్లీపర్ కోచ్ డబుల్‌డెక్కర్ బస్సులు



మలుపులో ఆగిపోయిన బస్సు



ఆర్చి దిగువ నుంచి వెళ్లేందుకు లగేజీ అడ్డు రావడంతో ఆగిన బస్సులు

టూరిస్క్ బస్సులు..

- రత్నగిరి ఘాట్‌రోడ్‌లో యథేచ్ఛగా అనుమతి
- ఏ మాత్రం అజాగ్రత్తగా నడిపినా ప్రమాదమే..
- నియంత్రించని ఆలయ అధికారులు

అన్నవరం ఘాట్ రోడ్డు..

మంగళవారం మధ్యాహ్నం సమయం రెండున్నర కావస్తోంది. మహారాష్ట్రకు చెందిన స్లీపర్‌బెర్త్ టూరిస్ట్ బస్సుఘాట్ రోడ్డు మీదుగా సత్యదేవుని కొండపైకి భక్తులను తీసుకువెళుతోంది. అసలే అది ఘాట్‌రోడ్ కావడం, ప్రమాదకరమైన మలుపులు ఉండడంతో ఆ బస్సు సుమారు 45 నిముషాల పాటు ప్రయాణించి అత్యంత ప్రమాదకర పరిస్థితిలో కొండపైకి చేరింది. ఘాట్‌రోడ్డులో మలుపులు తిప్పే సమయంలో ఆ డ్రైవర్ పడిన కష్టం ఆ సత్యదేవుడికే తెలుసు.

సమయం సాయంత్రం నాలుగైంది..

అతి కష్టం మీద కొండపైకి చేరిన ఆ భారీ బస్సు.. భక్తుల దర్శనానంతరం తిరిగి కొండ దిగువకు బయల్దేరింది. డ్రైవర్ పైకి వెళ్లేటప్పుడు ఎంత కష్టపడ్డాడో.. దిగువకు వెళ్లేటప్పుడూ అంతే యాతన పడ్డాడు. తీరా కిందకి వచ్చాక ఆర్చి దిగువ నుంచి బస్ వెళ్లడానికి ఇబ్బంది ఏర్పడింది. దీంతో బస్ మీద ఉన్న లగేజీని తీసివేస్తే తప్ప అన్నవరం మెయిన్ రోడ్ మీదకు బస్ రాలేక పోయింది.దీంతో ఏ ప్రమాదం లేకుండా బస్ సురక్షితంగా చేరడంతో బస్‌లో ఉన్న ప్రయాణికులతో పాటు అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఆటోలు, కార్లు, చిన్నచిన్న వాహనాలపై స్వామి దర్శనానికి వచ్చిన వారు ఘాట్ రోడ్డులో ఎంతో జాగ్రత్తగా రాకపోకలు సాగిస్తారు. నిండా భక్తులతో వచ్చిన ఓ బస్సును ఘాట్‌రోడ్డులోకి ఎలా అనుమతిచ్చారని భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఏదైనా జరగరానిది జరిగితే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు.

– అన్నవరం(ప్రత్తిపాడు)

టోల్ ఫీజుకు ఆశపడి.. భారీ వాహనాలకు అనుమతి

దేవస్థానం కొండమీదకు భారీ వాహనాలను అనుమతించడం ద్వారా దేవస్థానం అధికారులే ప్రమాదాలకు కారణమవుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. వాస్తవానికి టూరిస్ట్ బస్ లాంటి వాటిని ఘాట్‌రోడ్ పక్కనే గల కళాశాల మైదానంలో నిలిపివేయాలి. దేవస్థానం బస్‌ల ద్వారా ఆ భక్తులను రత్నగిరి మీదకు తరలించాలి. తిరిగి దర్శనమయ్యాక వారిని వారి వాహనం వద్దకు తీసుకురావాలి. ఈ డబుల్‌డెక్కర్ బస్‌ను ఎలా అనుమతించారో అధికారులకే తెలియాలి. దీని ఎత్తు చూసైనా దిగువన ఆపేయాల్సింది.

రవాణా అధికారులు ఎలా అనుమతిస్తున్నారో!

అన్నవరానికి మూడు కిలోమీటర్ల దూరంలోని తేటగుంట వద్ద ఆర్టీఏ చెక్‌పోస్టు ఉంది. ప్రతి వాహనాన్ని అక్కడ ఆపి తనిఖీ చేస్తుంటారు. అదే విధంగా కత్తిపూడి వద్ద గల ఆర్టీఏ ఆఫీసులో కూడా సిబ్బంది ఉంటారు. వీరు ఇంత ఎత్తు కలిగిన స్లీపర్ బెర్త్‌లు కలిగిన బస్‌ను ఎలా అనుమతించారో అర్థం కావడం లేదు. గతంలో కొన్ని ట్రావెల్స్ ఇటువంటి బస్‌లను నడిపితే సీజ్ చేశారు. ఇప్పుడు పట్టించుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

బోల్తా పడినా... విద్యుత్ తీగలు తగిలినా పెను ప్రమాదమే..

డబుల్‌డక్కర్ బస్ లాంటి బస్‌లను రోడ్ల మీద నడిపేందుకు రవాణా అధికారులు ఎలా అనుమతిస్తున్నారనే సందేహం వ్యక్తమవుతోంది. ఇతర రాష్ట్రాల బస్సులైనా ఇవి ఎక్కడ బోల్తాపడినా ప్రమాదమే. విద్యుత్ తీగలు తగిలితే భారీ ప్రాణనష్టం సంభవించే అవకాశం కూడా ఉంటుంది. రవాణా శాఖ అధికారులు ఈ బస్‌లను ఇదే విదంగా చూసీచూడనట్టు వదిలేస్తే ఇటువంటి బస్‌లు పెద్ద సంఖ్యలో రోడ్లపై పరుగులు తీయడం ఖాయం.

ఎప్పుడైనా సమస్యలు చెప్పుకోవచ్చు

- స్టేషన్ సెటిల్‌మెంట్లు సహించేది లేదు
- మహిళల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కృషి చేస్తా
- రంపచోడవరం ఏఎస్పీ అజిత



రంపచోడవరం ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరిస్తున్న అజిత

రంపచోడవరం: ఏజెన్సీలో గిరిజనులు ఏ సమస్యలతోనైనా తనను ఎప్పుడైనా కలిసి తమ సమస్యలు వివరించవచ్చని రంపచోడవరం ఏఎస్పీ వేజెండ్ల అజిత అన్నారు. రంపచోడవరం తొలి మహిళ ఏఎస్పీగా బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఆమె స్థానిక విలేకర్లుతో మాట్లాడారు. ఏజెన్సీలో మహిళాల సమస్యలపై కొంత వరకు అవగాహన ఉందని మహిళ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా పనిచేస్తానని ఆమె తెలిపారు. నిర్భయంగా స్టేషన్‌కు వచ్చి తమ సమస్యలను తెలుపుకొనేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఏజెన్సీ ఏడు మండలాల్లో పరిస్థితులపై అవగాహన చేసుకుని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి పనిచేస్తాన్నారు. ఏజెన్సీలోని అన్ని పోలీస్‌స్టేషన్లను సాంకేతిక పరంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అవసరమైన శిక్షణ ఇస్తామన్నారు. పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు వస్తే ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సెటిల్‌మెంట్లకు అవకాశమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

గంజాయి రవాణాపై ఉక్కుపాదం..

గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపుతాం ని అజిత స్పష్టం చేశారు. గిరజనులను గంజాయి రవాణాకు, సాగుకు దూరం చేసేందుకు గ్రామాల్లో సమావేశాలు పెట్టి చైతన్యపరుస్తామన్నారు. సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలు ఏజెన్సీకి రవాణా చేస్తున్న అంశంపై దృష్టిసారిస్తామన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గిరిజన గ్రామాల్లో సమస్యలు పరిష్కారానికి పోలీస్‌శాఖ తరపున కృషి చేస్తామన్నారు. గిరిజన యువత సంఘ వ్యతిరేక కార్యకలాపాల వైపు వెళ్లకుండా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఐఏపీ(ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్)ద్వారా ఏజెన్సీలో రహదారులు, కమ్యూనికేషన్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

12న ఓడలరేవులో బీచ్ బాడీ బిల్డింగ్ పోటీలు

అమలాపురం టౌన్: స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని కోనసీమ బాడీ బిల్డింగ్ అసోసియేషన్, ఓడలరేవు సముద్ర రిసార్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు బీచ్ బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఓడలరేవు సముద్ర తీరంలో నిర్వహించే ఈ పోటీలను 22వ కోనసీమ ఇన్విటేషన్ బీచ్ బాడీ బిల్డింగ్–2018 పేరుతో నిర్వహిస్తున్నట్టు కోనసీమ అసోసియేషన్ కార్యదర్శి, బాడీ బిల్డింగ్ కోచ్ డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావు వెలడించారు. పోటీల్లో పాల్గొనే బాడీ బిల్డర్లు 9247292794 ఫోన్ నెంబరులో సంప్రదించాలని డాక్టర్ వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

7న జిల్లా ఓపెన్ చదరంగం పోటీలు

రాజమహేంద్రవరం సిటీ : జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఈనెల ఏడోతేదీ ఆదివారం కాకినాడలోని శేషమ్మ మెమోరియల్ చదరంగం పోటీలు నిర్వహించనున్నట్టు రాష్ట్ర చదరంగం సంఘం అధ్యక్షుడు వైడీ రామారావు బుధవారం ప్రకటించారు. పోటీలు మున్సిపల్ కార్పొరేషన్ సమీపంలోని గాంధీభవన్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. క్రీడాకారులు ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు సెల్ :8328343570ను సంప్రదించాలన్నారు.

7న హిందీ భాషపై పోటీ పరీక్షలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పీఆర్‌ప్రభుత్వ పాఠశాలలలో ఈ నెల ఏడో తేదీన ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు హిందీ పాఠ్యాంశంలోని వ్యాకరణ అంశాలు, తెలుగు ఉపవాచకంలో రామాయణంపై పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్రభాషోపాధ్యాయ సంఘ జిల్లా కార్యదర్శి బి.శరత్ బుధవారం ప్రకటనలో తెలిపారు. పరీక్ష 120 మార్కులకు తెలుగు 60, హిందీ 60 మార్కులకు నిర్వహిస్తున్నామని, ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.1500, ద్వితీయ బహుమతి రూ.వెయ్యి, మూడో బహుమతి రూ.500 అందజేస్తున్నామన్నారు. వివరాలకు సెల్: 97010 22444ను సంప్రదించవచ్చన్నారు.

ఈ నెల 28న ఏయూ ఎంట్రెన్ పరీక్ష

బాలాజీచెరువు (కాకినాడసిటీ): ఆంధ్రాయునివర్సిటీ దూరవిద్యాకేంద్ర బీఏ, బీకామ్ కోర్సుల ప్రవేశానికి నిర్వహించే ప్రవేశపరీక్ష ఈ నెల 28వ తేదీ ఆదివారం పీఆర్‌ప్రభుత్వడిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకుడు కిత్తాడ వీరభద్రరావు బుధవారం తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణత, 18 ఏళ్లు నిండిన వారై ఉండాలన్నారు. ఈ నెల20వ తేదీలోపు రూ.200 చెల్లించి దరఖాస్తు తీసుకోవాలని, పరీక్ష ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు నిర్వహిస్తున్నామన్నారు.ధరఖాస్తులు కళాశాలలో ఉన్న ఏయూ స్టడీసెంటర్లో ఆఫీసు పనివేళ్లలో పొందవచ్చని సూచించారు.

6న ప్రవాస భారతీయుల సాంస్కృతిక కార్యక్రమాలు

రాజమహేంద్రవరం కల్చరల్: అమెరికాలో భారతీయ కళలు, సంప్రదాయాల వ్యాప్తికి కృషి చేస్తున్న 'తాన్‌సేన్, త్యాగరాజ సాంస్కృతిక సంస్థ' ఈనెల 6వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు శ్రీవేంకటేశ్వర ఆనం కళాకేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ప్రవాస భారతీయురాలు సీతా మాడభూషి బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరులకు తెలిపారు. అమెరికాలో తాన్‌సేన్, త్యాగరాజ సాంస్కృతిక సంస్థ ద్వారా కూచిపూడి, సంగీతం తదితర అంశాల్లో శిక్షణ ఇస్తున్నామని, ఏటా మన దేశంలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. తన గురువు చంద్రశేఖర మహంకాళి, కర్ణాటక రాష్ట్రం, మైసూరుకు చెందిన మంజునాథ, ఇంద్రజిత్ ఘోష్, గౌరీశంకర్, కథక్ కళాకారుడు జోషి ప్రదర్శనల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. అలయెన్స్ క్లబ్స్ పక్షాన అలయెన్స్ సహేలీ సహకారం అందిస్తోందని ఆమె అన్నారు.


10 నుంచి పెద్దాపురంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

పెద్దాపురం: సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఈ నెల పదో తేదీ నుంచి 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు పెద్దాపురం పట్టణంలో తొలిసారిగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వాసంశెట్టి గంగ, సప్పా కొండరాజు, మురళి తెలిపారు. బుధవారం వారు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ పెద్దాపురం శ్రీ వీర్రాజు మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీలు సాయంత్రం ఐదు గంటల నుంచి ఫ్లడ్ లైట్ల వెలుతురు మధ్య నిర్వహిస్తామన్నారు. జిల్లా నుంచి ఆసక్తి కల్గిన కబడ్డీ టీములు ఈ నెల 8వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. టోర్నమెంట్ విజేతకు ప్రథమ బహుమతి రూ.పది వేలు, ద్వితీయ బహుమతి రూ.8 వేలు, తృతీయ బహుమతి రూ.ఆరు వేలు చొప్పున నగదు బహుమతి ఉంటుందని, క్రీడాకారుల ఈ పోటీల్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు సెల్: 7013315709, 9985259425 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

6, 7 తేదీల్లో చిత్ర కళా ప్రదర్శన

మలికిపురం: విశ్వేశ్వరాయపురం వివేకానంద కాన్వెంట్ ఆవరణలో ఈ నెల 6, 7 తేదీల్లో చిత్ర కళా ప్రదర్శన జరుగుతుందని కరస్పాండెంట్ పి.వి.వి.వర ప్రసాద్ బుధవారం తెలిపారు. ఆర్టిస్ట్ ఎన్.సంగీత్‌రావు ఆధ్వర్యంలో సుమారు 600 చిత్రాల ప్రదర్శన ఉంటుందని ఆయన వివరించారు. సునయన ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు రూపొందించిన అన్ని రకాల చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.లలో)
కొత్త కొబ్బరి (క్వింటాల్)	13,500 – 14,000
కొత్త కొబ్బరి (రెండో రకం)	10,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	13,000
గటగట (వెయ్యి)	9,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	12,000
గటగట (వెయ్యి)	8,000
నీటికాయ	
పాత (ముక్కుడు) కాయ (వెయ్యి)	12,500–13,000
కొత్త (పచ్చి) కాయ (వెయ్యి)	12,500–13,200
కొబ్బరి నూనె (15 కిలోలు)	3,100
ఒక కిలో	250

తిరుమల సమాచారం



తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు : ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి.
రూ.50 గదులు – 25, రూ.100 గదులు – 55 ఖాళీ ఉన్నాయి.
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి.
సేవలు : సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి.
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి.
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి.
గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ.

ఓం నమో వేంకటేశాయ

ఆక్వా మార్కెట్

వెనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.ల్లో)

20 కౌంట్	660	48–50 ,,	370
22 ,,	600-580	52 ,,	350
25 ,,	520	53–60 ,,	330
26-30,,	440	62 ,,	320
32-35,,	420	63–70 ,,	300
36-40,,	415	72 ,,	290
42-45,,	390	73–80 ,,	280
46–47 ,,	380	93–100 ,,	240

రావులపాలెం అరటి మార్కెట్

రకం (గెల రూ.ల్లో)	కనిష్ట	గరిష్ట
కర్పూర	150	400
చక్కెరకేళీ (తెలుపు)	150	400
బుషావళి	80	300
బొంత (కూర అరటి)	200	300
అమృతపాణి	200	400
చక్కెరకేళీ (ఎరుపు)	200	500

అన్నవరం సమాచారం



అన్నవరం: సత్యదేవుని ఆలయానికి గురువారం విచ్చేసే భక్తులకు స్వామివారి ఉచిత దర్శనానికి గంట, ప్రత్యేక దర్శనానికి అర గంట సమయం పడుతుంది. ప్రకాష్‌సదన్ సత్రంలో 50 ఇతర సత్రాలలో వంద గదులు ఖాళీ ఉన్నాయి. స్వామివారిని బుధ వారం ఐదు వేల మంది భక్తులు దర్శించుకున్నారు. స్వామివారి వ్రతాలు 395 జరిగాయి. ఆరు గురు భక్తులు శ్రీ సత్యదేవుని నిత్యకల్యాణంలో పాల్గొన్నారు. శ్రీసత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ 98,000 విరాళాలు వచ్చాయి. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ. రూ. ఐదు లక్షలు ఆదాయం సమకూరింది.

మే ఐ హెల్ప్‌యూ ఫోన్ నెంబర్: 08868–239999
రిసెప్షన్ ఫోన్ నెంబర్: 08868–238163

బుల్లితెర W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తూర్పుగోదావరి వాతావరణం

గరిష్టం : 30.3° / కనిష్టం : 19.4°

నేడు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది.
గరిష్టం : 31 డి. కనిష్టం : 20 డి.

రేపు : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతం కావచ్చు. నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 30 డి. కనిష్టం : 20 డి.

శనివారం : చల్లని గాలులు వీస్తాయి. ఆకాశం మేఘా వృతం కావచ్చు. పగలు పొడిగా ఉంటుంది. రాత్రి నిర్మలంగా ఉంటుంది.
గరిష్టం : 29 డి. కనిష్టం : 21 డి.

మధురపూడి విమానాశ్రయ సమాచారం



జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు : హైదరాబాద్ నుంచి ఉదయం 9–20 గంటలకు బయలుదేరి, 10–55కు మధురపూడి వస్తుంది. తిరిగి 11–20 గంటలకు హైదరాబాద్‌కు బయలుదేరుతుంది.

2వ సర్వీసు : హైదరాబాద్ నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలు దేరి, 2–20 గంటలకు మధురపూడి చేరుతుంది. తిరిగి హైదరాబాద్‌కు 2–40గంటలకు బయలుదేరుతుంది.

విచారణ కౌంటర్ 0883, 2487009


స్పైస్ జెట్ : మొదటిసర్వీసు హైదరాబాద్ నుంచి 10–10 గంటలకు బయలుదేరి, 11–05 గంటలకు మధురపూడి వస్తుంది. తిరిగి హైదరాబాద్‌కు 11–35 గంటలకు పయనమవుతోంది.

2వ సర్వీసు : చెన్నై నుంచి మధ్యాహ్నం 1–10 గంటలకు బయలుదేరి, 2–30 గంటలకు మధురపూడి చేరుతుంది. ఇక్కడి నుంచి 3 గంటలకు బయలుదేరి, 4–15 గంటలకు చెన్నై చేరుతుంది.

విచారణ కౌంటర్ : 0883–2004002

సాక్షి

మన రాజమహేంద్రవరం సిటీ



రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : సాక్షి రాజమహేంద్రవరం - కోటి రెడ్డి : 9010840011, రాజమహేంద్రవరం సిటీ - శేఖర్ రెడ్డి : 94915 17813, దేవీచౌక్/కల్చరల్ - సుబ్రహ్మణ్యం : 95055 04768, తాడితోట/క్రైం - సోమరాజు : 92908 70253, ఆల్కాట్‌తోట - విశ్వనాథం : 90107 46673, కోటగుమ్మం - వెంకటరావు : 99890 32426, దానవాయిపేట - దానవాయిబాబు : 93912 05745

కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- కమిషనర్‌కు ప్రజల వినతి
- తూతూమంత్రంగా జన్మభూమి సభలు



కుక్కల సమస్యను కమిషనర్‌కు వివరిస్తున్న మహిళలు



తూతూమంత్రంగా ఉచిత పశువైద్యశిబిరం



సభాస్థలి వద్ద కుక్కల సంచారం

రాజమహేంద్రవరం సిటీ: కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని 11వ డివిజన్ మహిళలు కమిషనర్ విజయరామరాజుకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బుధవారం 11,12 డివిజన్లలోని శ్యామలానగర్ స్కూల్, గాంధీపురం -3 ఏరియాల్లో జన్మభూమి సభలు జరిగాయి. 11వ డివిజన్ లోని శ్యామలానగర్ స్కూల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ విజయరామరాజు మాట్లాడారు. అనంతరం సభాస్థలిని విడిచి వెళుతున్న ఆయనకు మహిళలు అడ్డుపడి.. తమ ప్రాంతంలో కుక్కలతో అవస్థలు పడుతున్నామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పశువులను తరలించే చర్యలు చేపట్టామని, కుక్కల విషయంలో సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయంటూ వెళ్లిపోయారు. మేయర్ రజనీ శేషసాయి, గుడా చైర్మన్ గన్నికృష్ణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, కార్పొరేటర్ జి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

12వ డివిజన్‌లో ...

రేషన్ షాపుల్లో పంచదారను తీసివేసిన టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు పంచదార ఇస్తుందని గొప్పలు చెబుతున్నారంటూ 12వ డివిజన్ సభలో సభికులు చెవులు కొరుక్కున్నారు. ఇచ్చేదాన్ని రద్దు చేసి మళ్లీ గొప్పగా చంద్రబాబు ఇస్తున్నాడంటూ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ప్రకటిస్తుండటంపై 'తెల్లరేషన్' కార్డుదారులు 'తెల్ల'బోతున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గొర్రెల సురేష్ అధికారులు పాల్గోన్నారు.

కుక్కల వీరంగం

జన్మభూమి కార్యక్రమం జరుగుతున్న సభాస్థలి సమీపంలో వీధికుక్కలు కొద్దిసేపు వీరంగం చేశాయి. సభ వద్ద నామమాత్రంగా పశువైద్యశిబిరం ఏర్పాటు చేశారు. రెండు,మూడు రకాల మందులతో వలంటీరును ఏర్పాటు చేసి ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు అధికారులు గొప్పలకు పోతున్నారు.

14వ డివిజన్‌లో..

తాడితోట: 14వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ విప్, కార్పొరేటర్ ఈతకోటి బాపన సుధారాణి అధ్యక్షతన జన్మభూమి సభలు జరిగాయి. 14వ డివిజన్‌లో దానవాయిపేట మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన సభలో రేషన్ కార్డులు, ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని ప్రజలు డిమాండ్ చేశారు. 187 మంది రేషన్‌కార్డులకు దరఖాస్తు చేస్తే కేవలం 37 మాత్రమే మంజూరయ్యాయన్నారు. సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ పథకాలపై ఉపన్యాసాలు ఇస్తున్నారని కార్పొరేటర్ ఈతకోటి బాపన సుధారాణి, డివిజన్ ఇన్‌చార్జి పెంకే సురేష్ ఆరోపించారు. కాగా.. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు స్థానికల మహిళలు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలంటూ వినతి పత్రాలు సమర్పించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దానవాయిపేట: 13వ డివిజన్ తాడితోటలోని అంబేడ్కర్ నగర్ ఎస్ఆర్ స్కూల్ ఆవరణలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ హాజరయ్యారు. డివిజన్‌లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో 13వ డివిజన్ కార్పొరేటర్ పాలిక శ్రీను తదితరులు పాల్గొన్నారు. 22వ డివిజన్ వంకాయల వారి వీధిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా చైర్మన్ గనికృష్ణ పాల్గొన్నారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. 22వ డివిజన్ కార్పొరేటర్ మాటూరి రంగరావు పాల్గొన్నారు.

నేతల రాకకోసం ఎదురుచూపులు

సాక్షి, రాజమహేంద్రవరం: జన్మభూమి సభల్లో రెండో రోజు నేతలు తమ తడాఖా చూపించారు. నగరంలో ఎనిమిది డివిజన్లలో జరిగిన జన్మభూమి సభల్లో పాల్గొంటూ ఉపన్యాశాలు దంచేశారు. వారు వచ్చే వరకు కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేయలేదు. సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించలేదు. నగరంలో ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు, 11 గంటల నుంచి ఒంటి గంట వరకు, సాయంత్రం 3 గంటల నంచి ఐదు గంటల వరకు సభలు నిర్వహిస్తున్నారు. సభలు నిర్ణీత సమయంలో ప్రారంభమవుతున్నా ముగియడం లేదు. 9వ డివిజన్‌లో ఉదయం 8 గంటలకు స్థానిక కార్పొరేటర్ చండీప్రియ అధ్యక్షతన కార్యక్రమం ప్రారంభమైంది. 10 గంటలకు ముగించి అధికారులు మరో డివిజన్‌కు వెళ్లాల్సి ఉండగా ప్రజా ప్రతినిధుల కోసం ఎదురుచూశారు. 10 గంటలకు ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ వచ్చి మాట్లాడారు. తర్వాత మరో 15 నిమిషాలకు ఎమ్మెల్సీ ఆదిరెడ్డి వచ్చారు. వీరి చేతులమీదుగా తెచ్చిన నాలుగు రేషన్‌కార్డులు పంపిణీ చేయించారు. తర్వాత ఎమ్మెల్సీ మాట్లాడారు. అంతకుముందు సమావేశంలో చండీప్రియ మాట్లాడుతూ తమ డివిజన్ లోని వెంకటేశ్వర నగర్, విద్యుత్ నగర్,ఎస్‌బీఐ కాలనీల్లో డ్రైనేజీలు, రోడ్లు వేయించేందుకు ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. 10వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ వాసిరెడ్డి రాంబాబు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. సమావేశాల్లో నగరపాలక సంస్థ ఎస్ఈ ఓం ప్రకాశ్, ఈఈ సత్యకుమారి, డీఈ ప్రసాద్, టీపీఆర్‌వో జోగారావు, ఎంఎస్‌వో శ్రీనివాస్, గృహనిర్మాణశాఖ అధికారి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'పై ప్రజల నిరాశ



గుత్తుల మురళీధరరావు

రాజమహేంద్రవరం సిటీ: జన్మభూమి సభల్లో పింఛన్ల పంపిణీ జరగకపోవడంతో ప్రజలు నిరాశతో వెనుదిరుగుతున్నారని వైఎస్సార్ సీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ గుత్తుల మురళీధరరావు అన్నారు. ఐదోవిడత జన్మభూమి మొదటి రోజున తన డివిజన్‌లోనే జరిగినప్పటికీ పింఛన్ల ఊసే లేదన్నారు. డివిజన్ మొత్తం మీద 62 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నా వాటి గురించి అధికారులు సమాధానమివ్వలేదన్నారు. నగరం మొత్తానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రెండువేల పింఛన్లు కేటాయించినందున వాటి నుంచి డివిజన్లవారీగా పంపకానికి జాప్యం జరుగుతోందన్నారు. గతంలో నిర్వహించిన జన్మభూమిలో ఇళ్ల కోసం ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయో తెలియదన్నారు. ఇప్పుడుకొత్తగా దరఖాస్తులను ఇమ్మనమని చెబుతూ ప్రజలను మధ్య పెడుతున్నారని ఆరోపించారు.

పరిశ్రమల స్థాపనకు యువత చైతన్యవంతులు కావాలి

రాజమహేంద్రవరం సిటీ : చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు యువత చైతన్యవంతులు కావాలని సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఆల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ మీటింగ్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల సదస్సులో పాల్గొన్నారు. నూతనంగా పరిశ్రమలు స్థాపించే వారికి సింగిల్ డెస్క్ విధానంతో 21 రోజుల్లో రాయితీలతో కూడిన అనుమతులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. నిరుద్యోగ యువతకు పీఎమ్ఈఈపీ ద్వారా ఏవిధమైన అవకాశాలున్నయన్నది పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరక్టర్ పాకా సాయిబాబు వివరించారు. కార్యక్రమంలో మేయర్ పంతం రజనీశేషసాయి, ఏపీఐఐసీ డీజీఎమ్ లక్ష్మీఅండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

న్యాయవాది త్రినాథరావు అరెస్టుకు ఖండన

తాడితోట: రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ సభ్యుడు, సీనియర్ న్యాయవాది డాక్టర్ పల్లా త్రినాథరావుపై బైండోవర్ కేసు నమోదు చేయడాన్ని రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. డిసెంబర్ 29 వ తేదిన విశాఖ జిల్లా వాకపల్లి గ్రామం వెళ్తుంగా జి.మాడుగుల పోలీసులు అడ్డగించి అదుపులోకి తీసుకోని బైండోవర్ కేసు నమోదు చేశారని అసోసియేషన్ అధ్యక్షుడు ముప్పాళ్ల సుబ్బారావు తెలిపారు. విశాఖ జిల్లా పాడేరు ఐటీడీఏ నిర్వహిస్తున్న న్యాయ విజ్ఞాన సదస్సుకు రిసోర్స్‌పర్సన్‌గా త్రినాథరావు పాడేరు వెళ్లారన్నారు. వాకపల్లి గిరిజన మహిళలు 13 మంది గ్రేహోండ్ పోలీసులపై దాఖలు చేసిన రేప్ కేసు విశాఖపట్నం ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు లో విచారణ జరుగుతోందని, వాకపల్లి గిరిజన మహిళలు లాయర్ త్రినాథ రావు ను తమ కేసు వాదించడానికి స్పెషల్ పీపీ గా నియమించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తు చేశారన్నారు. విశాఖ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వాస్తవాలు గ్రహించి నమోదు చేసిన కేసును రద్దు చేయాలన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

దానవాయిపేట: విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాజమహేంద్రవరం ఆపరేషన్ డివిజినల్ ఇంజినీర్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లరిబ్బన్లు ధరించి కాంట్రాక్ట్ కార్మికులు నిరసనను తెలిపారు. జిల్లా చైర్మన్ వి.ప్రేమ్‌కుమార్, కన్వీనర్ వై.రవికుమార్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో వీలినం, విధి నిర్వహణలో మరణిస్తే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేసియా కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం, సంస్థ ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం వంటి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



కార్మికులకు ఏప్రాన్ అందజేస్తున్న మేయర్ రజనీ శేషసాయి

రాజమహేంద్రవరం సిటీ: పారిశుద్ధ్య కార్మికులు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తమ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని మేయర్ రజనీ శేషసాయి అన్నారు. 36, 39వ డివిజన్లలో విశ్వం ఇంగ్లిషు మీడియం స్కూల్ సహ కారంలో పారిశుద్ధ్య కార్మికులకు సిద్ధం చేసిన ఏప్రాన్లను బుధవారం ఆమె పంపిణీ చేశారు. అనంతరం ఫస్ట్ రిఫరల్ యూనిట్‌లో మొక్కలు నాటారు.

తప్పటడుగులు

- అంతా హడావుడి నిర్ణయాలే
- డీఎస్సీ ప్రకటనపై ఆదినుంచీ గందరగోళమే
- ఖాళీల వివరాలు తెలుసుకోకుండానే..
- అయోమయం, ఆందోళనలో నిరుద్యోగులు


డీఎస్సీకి ఎదురుచూస్తున్న ఛాత్రోపాధ్యాయులు

రాయవరం (మండపేట): ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తాం..ఇదీ చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో చేసిన ప్రకటన. దీనిపై నిరుద్యోగులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే వారి ఆశలను నిరాశ పరుస్తూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన మూడున్నరేళ్ల కాలంలో కేవలం ఒక్క డీఎస్సీని మాత్రమే నిర్వహించారు. డీఎస్సీ నిర్వహించాలంటూ సుప్రీం కోర్టు మొట్టికాయలు వేయడంతో ఎట్టకేలకు ఈ నెల 15న డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తున్నట్లు ప్రభుత్వం ముందుగా ప్రకటించింది. అయితే పూర్తి స్థాయిలో ఖాళీల వివరాలు తెలుసుకోకుండానే హడావిడిగా ప్రకటన చేసి, తిరిగి ప్రకటన తేదీని వాయిదా వేసింది.

విస్మయానికి గురి చేసిన ప్రభుత్వ నిర్ణయం..

టెట్, డీఎస్సీ నిర్వహించి 2018 జూన్ నాటికి కొత్త ఉపాధ్యాయుల నియామకం చేపడతామంటూ ప్రభుత్వం హడావిడిగా ప్రకటన చేసింది. డిసెంబరు 15న డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వం నిర్ణయాన్ని వాయిదా వేసి తుస్సుమనిపించింది. టెట్, డీఎస్సీ ఒకే సారి నిర్వహించడం సాధ్యమా? కాదా? అని అలోచించకుండా ప్రకటన ఇచ్చిన విద్యాశాఖ మంత్రి తర్వాత నాలుక కరుచుకున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. తొలుత ప్రకటించిన ప్రకారం మార్చి 23, 24, 26 తేదీల్లో డీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అదే సమయంలో పదో తరగతి పరీక్షలు ఉన్నాయని, ఆ సమయంలో రెండు పరీక్షలు ఎలా నిర్వహిస్తారనే అభిప్రాయాన్ని అప్పుడే పలువురు వ్యక్తపరిచారు. టెట్ షెడ్యూల్‌పై కూడా గందరగోళ పరిస్థితి అభ్యర్థుల్లో నెలకొంది. గతంలో నిర్వహించిన టెట్‌ను ఒక రోజులోనే నిర్వహించగా, ఇప్పుడు ఈ నెల 17 నుంచి 27 వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో అభ్యర్థులు పరీక్షా విధానంపై అయోమయానికి గురవుతున్నారు. టెట్ ఫలితాలు డీఎస్సీకి 20 శాతం వెయిటేజీగా పరిగణిస్తారు. దీంతో తాము మార్కులు ఎక్కడ కోల్పోవాల్సి వస్తుందోనని పలువురు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఖాళీలు తెలుసుకోకుండానే..

ఖాళీల వివరాలు పూర్తిగా తెలుసుకోకుండానే హడావిడిగా డీఎస్సీ–2018 ప్రకటన వెలువడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాల వారీగా ఎన్ని ఖాళీలు ఉండేదీ తెలుసుకోకుండా రాష్ట్ర స్థాయిలో 12,730 పోస్టులు ఎలా వచ్చాయన్న చర్చ సాగుతోంది. ఖాళీల వివరాలు సేకరించిన అనంతరం ప్రకటన చేయాల్సి ఉండగా, హడావిడి నిర్ణయం తీసుకుని తిరిగి వాయిదా వేయడం మంత్రి అవగాహనా లోపానికి నిదర్శనమని పలువురు నిరుద్యోగులు విమర్శిస్తున్నారు. మూడు రోజుల క్రితం అన్ని జిల్లాలకు చెందిన డీఈవోలను విజయవాడకు పిలిపించుకుని వివరాలను తీసుకోవడాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయం జిల్లా వ్యాప్తంగా వేలాది మంది నిరుద్యోగులను గందరగోళంలో పడేసిందని పలువురు విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

ఏటా రెండు సార్లు టెట్..

ఎన్‌సీఈఆర్‌టీ ఆదేశాల ప్రకారం ప్రతి ఏటా రెండుసార్లు ఏపీ టెట్ (ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్) నిర్వహించాల్సి ఉంది. రాష్ట్ర విభజన అనంతరం ఒక్కసారి కూడా టెట్ నిర్వహించలేదు. ఇప్పటి వరకు ఆరు సార్లు టెట్‌ను నిర్వహించాల్సి ఉండగా, ఈ మూడున్నరేళ్ల కాలంలో ఒక్కసారి కూడా ఏపీటెట్ నిర్వహించాలన్న కనీస ఆలోచన ప్రభుత్వానికి లేకపోవడం గమనార్హం. ఈ మూడేళ్లలో టెట్ నిర్వహించి ఉంటే బీఎడ్, డీఎడ్ పూర్తి చేసుకున్న వారంతా ధైర్యంగా డీఎస్సీకి సన్నద్ధమయ్యేవారు. ఏపీ టెట్, డీఎస్సీ రెండు పరీక్షలు ఒకేసారి రాయాలంటే మానసికంగా ఒత్తిడికి లోనుకావాల్సి వస్తుందని అభ్యర్థులు ఆవేదన చెందుతున్నారు.

టెట్ ఉండదని చెప్పి..

2014 డీఎస్సీ నోటిఫికేషన్ సమయంలో టెట్ విడిగా ఉండదని, టెర్ట్ (టీచర్ ఎలిజిబలిటీ అండ్ రిక్రూట్‌మెంట్) పరీక్ష ఒక్కటే ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు తిరిగి హడావిడిగా టెట్ నిర్వహించడాన్ని పలువురు అభ్యర్థులు తప్పు బడుతున్నారు. దీంతో డీఎస్సీకి హాజరయ్యే వారు తీవ్రంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం గతంలో ప్రకటించిన నిర్ణయాన్ని ఇప్పుడు ఎందుకు మర్చిపోయిందంటూ ప్రశ్నిస్తున్నారు.

డీఎస్సీకి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలి..



డీఎస్సీకి వెంటనే ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వాలి. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తానన్న ప్రభుత్వం ఇప్పటి వరకు కేవలం ఒక్క డీఎస్సీతోనే సరిపెట్టింది. దీనివలన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు.

– కేతా సత్యనారాయణ (కొండ), డీఎడ్, రాయవరం.

టెర్ట్‌ను నిర్వహించాలి..



టెట్, డీఎస్సీ విడిగా నిర్వహించకుండా 2014 డీఎస్సీ మాదిరిగానే టీచర్ ఎలిజిబులిటీ అండ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టెర్ట్) నిర్వహించాలి. రెండు పరీక్షలు ఒకేసారి నిర్వహించడం తీవ్ర గందరగోళానికి గరవుతాం. ప్రభుత్వం టెట్‌పై పునరాలోచన చేయాలి.

– బి. సత్యప్రియాంక, డీఎడ్, కొత్తపేట

జాతీయ వాలీబాల్ పోటీలకు ఫెడరేషన్ అనుమతి


రమణారావు నుంచి ఫెడరేషన్ అనుమతి పత్రం అందుకుంటున్న జగ్గయ్య నాయుడు

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగే జాతీయ వాలీబాల్ పోటీలకు 'ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' అనుమతి లభించినట్టు పోటీలు నిర్వహిస్తున్న నిమ్మకాయల వెంకటరంగయ్య వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు నిమ్మకాయల జగ్గయ్య నాయుడు బుధవారం తెలిపారు. ప్రతి ఏటా మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేస్తున్న జాతీయ వాలీబాల్ పోటీలను ఫిబ్రవరి 13వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ ఐదు రోజులు నిర్వహిస్తామన్నారు. ఆయా తేదీల్లో మహిళ, పురుష జట్లతో నిర్వహించే జాతీయ వాలీబాల్ పోటీలకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అనుమతి ఇచ్చిందన్నారు. ఈ మేరకు వాలీబాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎ.రమణారావు నుంచి అనుమతి పత్రం అందుకున్నామన్నారు. ప్రతిష్టాత్మకంగా పోటీల నిర్వహణకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించామని, జాతీయ క్రీడాకారులు, వివిధ రాష్ట్రాల వాలీబాల్ జట్లకు ఇన్విటేషన్లు అందిస్తున్నట్టు జగ్గయ్యనాయుడు తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి తమ టోర్నీకి తేదీలు ఖరారు చేయించిన రాష్ట్ర కార్యదర్శి రమణారావుకు, జిల్లా కార్యదర్శి వై.బంగార్రాజుకు ఎన్‌వీఆర్ వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అరిగెల వెంకట ముసలయ్య, కార్యదర్శి మద్దింశెట్టి సురేష్, సభ్యులు గొలకోటి సత్తిరాజు, ఉండ్రు రాజబాబు, గొలకోటి ఫణి, అరిగెల నరేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

138 గదుల సత్రానికి రూ.10 లక్షల విరాళం


దాత బాబూరావు (మధ్యలో), ఈఓ జితేంద్ర, సూపరింటెండెంట్ కృష్ణారావు

అన్నవరం (ప్రత్తిపాడు): అన్నవరం దేవస్థానం లోని సత్యగిరిపై నిర్మించనున్న 138 గదుల సత్రానికి (శివ సదన్) విరాళాలు ఇచ్చేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. విశాఖపట్నానికి చెందిన శ్రీవల్లీ షిప్పింగ్ కంపెనీ అధినేత పోలిన బాబూరావు రూ.పది లక్షల విరాళాన్ని దేవస్థానం ఈఓ జితేంద్ర కు బుధవారం అందచేశారు. ఇప్పటికే విశాఖ సీఎంఆర్ షాపింగ్ మాల్ అధినేత మావూరి వేంకటరమణ రూ.పది లక్షలు విరాళంగా అందచేయగా, తునికి చెందిన చెక్కా తాతబాబు కూడా రూ.పది లక్షలు విరాళం అందచేయనున్నట్లు ప్రకటించారు. ఈ సత్రాన్ని దాతల విరాళాలతో నిర్మించాలని దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశించిన విషయం విదితమే. దీంతో ఈ సత్రంలో ఒక గది నిర్మాణానికి రూ.పది లక్షలు వ్యయమవుతుందని అధికారులు అంచనా వేశారు. దీంతో ఇప్పటి వరకూ ముగ్గురు దాతలు ఆ సత్రానికి విరాళాలు సమర్పించారు. కనీసం పది గదులకు విరాళాలొస్తే కమిషనర్ అనుమతి తీసుకుని సత్రానికి శంకుస్థాపన చేయించే ఉద్దేశంలో అధికారులున్నారు. వ్రతాల విభాగం సూపరింటెండెంట్ కృష్ణారావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నాలుగు వేల మందికి ఉద్యోగ కల్పనే లక్ష్యం

5న 'నన్నయ'లోను, 6న అనాతవరంలోను ఎస్సీ, ఎస్టీ జాబ్ మేళా

రాజరాజనరేంద్రనగర్ (రాజానగరం): ఎస్సీ, ఎస్టీ కమిషన్ వికాస సంస్థతో కలిసి ఎస్సీ, ఎస్టీలకు చెందిన నిరుద్యోగ యువత కోసం ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహించే జాబ్‌మేళలో నాలుగు వేల మందికి ఉద్యోగాలు కల్పించాల నే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నామని ఏపీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డిప్యూటీ డైరెక్టరు వి.నాన్‌రాజు తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని వికాస్ కార్యాలయం వద్ద బుధవారం విలేకరులతో మాట్లాడుతూ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచనల మేరకు రాష్ట్రంలో తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా జాబ్‌మేళ నిర్వహిస్తున్నామన్నారు. 5న ఆదికవి నన్నయ యూనివర్సిటీలోను, 6న అమలాపురం సమీపంలోని అనాతవరం ఇంజినీరింగ్ కళాశాలలోను ఈ మేళాలు జరుగుతాయన్నారు. ఈ రెండు రోజుల్లో ఒక్కో రోజు 36 కంపెనీలు వచ్చి, అర్హతలున్న వ్యక్తులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారన్నారు. పదో తరగతి నుంచి పీజీ, ఐటీఐ, డిప్లమా, బీటెక్, ఎంటెక్ విద్యార్హతలున్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులంతా అర్హులేనన్నారు. ఈ మేళాకు వచ్చే అభ్యర్థులు ఆయా ప్రదేశాలలో నిర్ణయించిన తేదీల్లో ఉదయం 9 గంటలకే అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు ఐటీడీఏ సహకారంతో భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. వికాస్ డైరెక్టర్ వీఎన్ రావు పాల్గొన్నారు.

సావిత్రీ భాయి అవార్డు అందుకున్న అరుణ కుమారి


మంత్రి గంటా నుంచి అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయిని అరుణ కుమారి

మలికిపురం (రాజోలు): ప్రతి ఏడాదీ ప్రభుత్వం అందించే సావిత్రి భాయి పూలే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డును మేడిచర్లపాలెం పాఠశాల ఉపాధ్యాయిని జి. అరుణ కుమారి బుధవారం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. గుడిమెళ్లంక సాగి నరసింహరాజు మెమోరియల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయినిగా పని చేసిన ఆమె పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారు. బడి రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా ఆమె రూ.7 లక్షలు విరాళం సేకరించి వివిధ అభివృద్ధి పనులు నిర్వహించారు. పాఠశాలలో రూ.50 వేలతో డిజిటల్ తరగతి గదిని ఏర్పాటు చేయడంలో ఆమె చొరవ చూపించారు. ఇటీవల జరిగిన సైన్స్ మేళాలకు ఆమె పని చేసిన పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించారు. ఆమె సేవలను గుర్తించిన జిల్లా కలెక్టర్ మిశ్రా అరుణ కుమారి పేరును సిఫార్సు చేశారు. ఆమెకు అవార్డు పట్ల ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు, ఎంపీపీ గుండుబోగుల గంగా భవాని, జెడ్పీటీసీ మంగెన భూదేవి, ఎంఈఓ ఎం.విజయశ్రీ తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

7న రాజమహేంద్రవరంలో 5 కే రన్

- సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ వెల్లడి
- కార్యక్రమంపై అధికారులతో సమీక్ష సమావేశం



విలేకర్లతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ సాయికాంత్‌వర్మ, చిత్రంలో సయ్యిద్ సాహెబ్

సాక్షి, రాజమహేంద్రవరం: జన్మభూమి–మా ఊరు కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఈ నెల ఏడో తేదీన రాజమహేంద్రవరంలో 5కే రన్ నిర్వహిస్తున్నట్టు సబ్‌కలెక్టర్ సాయికాంత్ వర్మ తెలిపారు. బుధవారం ఆయన తన చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల ఏడో తేదీ ఆదివారం ఆర్ట్స్ కాలేజీ నుంచి లాలాచెరువు, అక్కడి నుంచి తిరిగి ఆర్ట్స్ కాలేజీ వరకు ఐదు కిలోమీటర్ల పరుగు నిర్వహించ తలపెట్టామని తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి 7:30 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, కలెక్టర్ కార్తికేయమిశ్రా, జేసీ మల్లికార్జున, ఇతర విభాగాల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. 2000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్న అంచనాతో టీషర్టులు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. 5కే రన్‌లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ.6 వేలు, రూ.4వేలు, రూ.2 వేలు చొప్పున అందజేస్తామని వివరించారు. కార్యక్రమం నిర్వహణపై అంతకు ముందు సబ్‌కలెక్టర్ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యిద్ సాహెబ్‌తో కలసి వివిధ విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అసరమైన ఏర్పాట్లు చేసేలా ట్రాఫిక్, వైద్య ఆరోగ్యశాఖ, నగరపాలక సంస్థ, రెవెన్యూ తదితర విభాగాల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్షలో నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణరావు, డిప్యూటీ కమిషనర్ ఎంవీడీ ఫణిరామ్, ట్రాఫిక్ డీఎస్పీ రమణకుమార్, విద్యాశాఖ అధికారి పి.విష్ణుమూర్తి, అర్బన్ తహసీల్దార్ రాజేశ్వరరావు, డాక్టర్ నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

- రాజమహేంద్రవరం జిల్లా పార్లమెంట్ నూతన కార్యవర్గ ఎంపికకు కసరత్తు
- ప్రతి రెండు మాసాలకు జిల్లా స్థాయి సమీక్ష సమావేశం
- వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు కొయ్యే మోషేన్ రాజు

దానవాయిపేట(రాజమహేంద్రవరం):

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం జిల్లా పార్లమెంట్ నూతన కార్యవర్గ నియామకాలకు కసరత్తు ప్రారంభమైందని వారం రోజుల్లో ఈ కార్యవర్గం ఎంపిక పూర్తవుతుందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ రాజమహేంద్రవరం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు కొయ్యే మోషేన్ రాజు తెలిపారు. బుధవారం రాజమహేంద్రవరంలోని పార్టీ నగర కార్యాలయంలో ఆయన అధ్యక్షతన కో ఆర్డినేటర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే, రాజమహేంద్రవరం సిటీ కో ఆర్డినేటర్ రౌతు సూర్యప్రకాశరావు, కొవ్వూరు నియోజకవర్గ కో ఆర్డినేటర్ తానేటి వనిత, రూరల్ కో ఆర్డినేటర్లు ఆకుల వీర్రాజు, గిరజాల బాబు, గోపాలపురం కో ఆర్డినేటర్ తళారి వెంకట్రావు, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోషేన్ రాజు మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రస్థాయి ప్లీనరీలో 13 జిల్లాలను 25 జిల్లాలుగా మార్పు చేస్తూ ఒక నిర్ణయం తీసుకున్నారని, దీనిలో భాగంగానే రాజమహేంద్రవరం జిల్లా పార్లమెంట్ పరిధిలోని నిడదవోలు, కొవ్వూరు, గోపాలపురం, రాజమహేంద్రవరం సిటీ, రూరల్, రాజానగరం, అనపర్తి నియోజవర్గాలను కలిపి జిల్లాగా ప్రకటించారని తెలిపారు. కొత్త జిల్లాలో కమిటీలు, అనుబంధ విభాగాలను నియమించేందుకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి అదేశాలు వచ్చాయన్నారు. జిల్లాకు కమిటీకి సంబంధించి అధ్యక్షుడితో పాటు 14 మంది ప్రధాన కార్యదర్శులు, 28 మంది కార్యదర్శులు ప్రతి మండల స్థాయి నుంచి సంయుక్త కార్యదర్శి, అధికార ప్రతినిధులు ముగ్గురు, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్లు ముగ్గురు ఒక కోశాధికారి ఉంటారని తెలిపారు. జిల్లా కార్యవర్గం నుంచి ప్రతి ఎంపీటీసీ నుంచి ఒక్కరు ఉంటారని వివరించారు. పార్టీ 19 అనుబంధ విభాగాల్లో అధ్యక్షుడితో పాటు ఏడుగురు ప్రధాన కార్యదర్శులు, 15మంది కార్యదర్శులు, 15మంది సంయుక్త కార్యదర్శులు, అధికార ప్రతినిధులు ముగ్గురు, క్రమశిక్షణ కమిటీ కన్వీనర్లు ముగ్గురు, కోశాధికారి ఒకరితో పాటు 20 నుంచి 30 మంది కార్యవర్గ సభ్యులు ఉంటారని వివరించారు. కొత్త జిల్లా కార్యవర్గ ఏర్పాటులో గ్రామ, డివిజన్, బూత్ కమిటీ స్థాయిలో ఎటువంటి మార్పులు ఉండవని, ఆయా నియోజకవర్గాల కోఆర్డినేటర్ల అభీష్టం మేరకు మార్పులు చేయవచ్చున్నారు. ఇకపై ప్రతినెలా ఒక్కో నియోజకవర్గంలో ఒక సమీక్ష సమావేశం, ప్రతి రెండు మాసాలకు ఒక్కసారి జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.



పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్లతో సమావేశమైన రాజమహేంద్రవరం జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు కొయ్యే మోషేన్‌రాజు

సంస్థాన స్వాధీనం సక్రమమే

- వాటిని నిలుపుదల చేస్తూ సర్కారుకు ఆదేశాలివ్వలేం
- రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు
- ట్రస్టుబోర్డుకు చుక్కెదురు!

పిఠాపురం :పిఠాపురంలో శ్రీపాద శ్రీవల్లభ మహా సంస్థానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ స్వాధీనం చేసుకోవడం సక్రమమేనని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం తీర్పు చెప్పినట్టు అధికారులు తెలిపారు. ఇటీవల ఈసంస్థానంను దేవాదాయ శాఖ స్వాధీనం చేసుకోడం వెనువెంటనే ఆస్తులను లెక్కలు వేసి ఇక్కడ రూ. కోట్లలో అవినీతి జరిగిందని అధికారులు ప్రకటించారు. గతేడాది డిసెంబరు 25న స్వాధీనం చేసుకున్న అధికారులు అప్పటి నుంచి దేవాదాయ శాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో సంస్థానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

హైకోర్టులో పాలక వర్గానికి చుక్కెదురు..

పాలకవర్గం సభ్యులు సంస్థానంను ప్రభుత్వం అక్రమంగా స్వాధీనం చేసుకుందని, ఇది చట్టవిరుద్ధమని ప్రభుత్వ చర్యలను నిలుపుదల చేస్తూ తమ ఆధ్వర్యంలోనే సంస్థానం విధివిధానాలు జరిగేలా ఆదేశాలివ్వాలని హైకోర్టును ఆశ్రయించినట్టు దేవాదాయ శాఖాధికారులు తెలిపారు. అయితే అప్పటికే హైకోర్టులో కేవియట్(రిట్ పిటిషన్) వేసి ఉన్నందున ఆ సమాచారం దేవాదాయ శాఖాధికారులకు ఇచ్చి కోర్టు బుధవారం వాదనలు వినిపించాలని ఆదేశించగా ఇరువర్గాల న్యాయవాదుల వాదనలు విన్న కోర్టు ప్రభుత్వ స్వాధీనం చేసుకోవడాన్ని తప్పుబట్టలేమని, అలాగే వాటిని నిలుపుదల చేస్తూ ఆదేశాలు ఇవ్వబోమని స్పష్టం చేస్తూ ట్రస్టుబోర్డు సభ్యులు వేసిన పిటిషన్‌ను కొట్టేసినట్టు సంస్థానం ఈఓ చందక దారబాబు తెలిపారు. అయితే తాము వేసిన పిటిషన్ స్వీకరించిన కోర్టు వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వులో పెట్టిందని సభ్యులు ప్రచారం చేసుకుంటున్నారు. ఇదిలా ఉండగా హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించడానికి ట్రస్టుబోర్డు సభ్యులు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు తెలిసింది. గతంలో ట్రస్టుబోర్డు సభ్యుడిగా పని చేసిన సుప్రీంకోర్టు న్యాయవాది ద్వారా ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్టు సమాచారం.

నాటు సారాను తగలబెట్టిన కోదాడ యువత

తొండంగి: గ్రామాల్లో నాటు సారా కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో యువత ఉద్యమిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం మండలంలోని సీతారాంపురం గ్రామంలో యువత నాటు సారా తయారీ ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులకు పట్టించారు. బుధవారం కోదాడ కాలనీలో యువత గ్రామంలో నాటుసారాను గుర్తించారు. సుమారు 40 లీటర్లకు పైగా ఉన్న నాటు సారాను గ్రామంలోని రామాలయం వద్ద తగలబెట్టారు. సారా విక్రయాలను, తయారీని నిరసించారు. నాటు సారాను తయారు చేసే వారిని హెచ్చరించారు. క్రమంగా అన్ని గ్రామాల్లో నాటుసారా తయారీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేసి, దొరికిన వారిపై కచ్చితంగా కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

- నివాస స్థలం ఇచ్చి, పక్కా ఇల్లు కట్టించాలి
- వ్యాపారులకు ఆర్థిక సాయం అందించాలి
- బాధితులకు సాయమందించిన జక్కంపూడి రాజా

రాజానగరం: రాజానగరం పరిసర ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి ఆకతాయిల చర్యలతో గృహాలు, దుకాణాలు కోల్పోయిన బాధితులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా డిమాండ్ చేశారు. రాజానగరం, చక్రద్వారబంధంలలో జరిగిన ఈ సంఘటనలో మూడు ఇల్లు, నాలుగు దుకాణాలు కాలిపోయి నాలుగు కుటుంబారు నలుగురు చిరువర్తలు వీధిన పడిన సంగతి విదితమే. వీరిని బుధవారం రాజా కలుసుకుని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. నిరాశ్రయులైన కుటుంబాలకు బియ్యం, కిరాణా సామాన్లు, బిందెలు పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సమయంలో సరైన రీతిలో పోలీసుల నిఘా లేకపోవడం వల్లనే ఈ దుర్గటనలు జరిగాయన్నారు. ఇందుకు ప్రభుత్వమే జవాబుదారీ వహించి, బాధితులకు నివాస స్థలాలు మంజూరు చేసి, పక్క ఇల్లు కట్టించాలన్నారు. సామగ్రితోపాటు దుకాణాలు కోల్పోయిన చిరువర్తకులకు తిరిగి వ్యాపారాలు చేసుకునేలా ఆర్థిక సహాయం అందించాలన్నారు. అలాగే పేదల గుడిసెలను కాల్చి పైశాచికానందం పొందిన నిందితులను పట్టుకొని, తగిన విధంగా శిక్షించాలన్నారు. రాజా వెంట పార్టీ మండల కన్వీనర్ మండారపు వీర్రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రగడ చక్రి, మాజీ సర్పంచ్ మార్గాని శ్రీను, స్థానిక నాయకులు దూలం పెద్ద, కొల్లి వీర్రాజు, ఆకుల శ్రీను, సంగీత ప్రసాద్, పిడుగు శ్రీను, ఆచంట రాజా, సంగీత సత్తిబాబు, వీరయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు బియ్యం, కిరాణా సామాన్లు, బిందెలు పంపిణీ చేస్తున్న దృశ్యం

హైస్కూల్ కోసం ప్లకార్డుల ప్రదర్శన

జన్మభూమిలో విద్యార్థుల వినతి

కాకినాడ: కాకినాడ దుమ్ములపేటలో కేవలం ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉందని, హైస్కూల్ కూడా ఏర్పాటు చేయాలంటూ స్థానిక విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు వస్తున్న సమయంలో రహదారి పక్కన నిలబడి ప్లకార్డులు ప్రదర్శించారు. ఉన్నత పాఠశాల లేక దూరప్రాంతానికి వెళ్ళాల్సి వస్తోందని, స్థానికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్కడ హైస్కూల్ ఏర్పాటు చేయాలంటూ విజ్ఞప్తి చేశారు.



హైస్కూల్ కావాలంటూ దుమ్ములపేటలో ప్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

పట్టాలు దాటుతూ గుర్తు తెలియని యువకుడి మృతి



సామర్లకోట (పెద్దాపురం): స్థానిక ఐదు తూముల వద్ద గుర్తు తెలియని రైలు ఢీ కొనడంతో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక ఐదు తూముల వద్ద పట్టాలు దాటుతున్న సమయంలో పిఠాపురం నుంచి సామర్లకోట వస్తున్న రైలు ఢీ కొనడంతో సుమారు 25 ఏళ్ల వయస్సు, 5‘3 ఎత్తు ఉండి ఎరుపు రంగులో ఉండి గులాబీ రంగు షర్టు, నీలం రంగు జీన్ ఫ్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. మృతుడి జేబులో సత్య కృష్ణ థియేటర్‌కు చెందిన సినిమా టికెట్లు ఉన్నాయన్నారు. రైల్వే గ్యాంగ్‌మేన్ సమాచారం మేరకు రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సమాచారం సేకరించారు. వివరాలు తెలియకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగా కేసు నమోదు చేసి రైల్వే హెచ్‌సీ పి.విజయ్‌కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ‘జన్మభూమి’

డిప్యూటీ సీఎం చినరాజప్ప

చింతూరు: ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారం కోసమే రాష్ట్రంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిప్యూటీ సీఎం, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. విలీన మండలాల పర్యటన సందర్భంగా బుధవారం ఆయన స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. జన్మభూమి గ్రామసభల ద్వారా వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. గత జన్మభూముల్లో ప్రభుత్వం దృష్టికి వచ్చిన చాలా సమస్యలు పరిష్కారం కావడంతో ప్రస్తుతం సమస్యలు తగ్గుముఖం పట్టాయని ఆయన అన్నారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్లు, ఇండ్ల మంజూరు కోరుతూ దరఖాస్తులు వస్తున్నాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఏజన్సీలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ఏజన్సీకి ప్రభుత్వ పథకాల కోటా పెంచేందుకు కృషి చేస్తామని, రహదారులు అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. రహదారుల నిర్మాణాలపై అటవీశాఖ అభ్యంతరాలను పరిష్కరించి అవకాశమున్న చోట రహదారులను వెంటనే నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. రహదారుల, నెట్‌వర్క్ సరిగా లేకపోవడంతోనే ఏజన్సీ చాలా వెనుకబడి ఉందని, కేంద్రం సహకారంతో భారీ రహదారులు, ఫైబర్ నెట్‌వర్క్ టవర్ల నిర్మాణాలు, కొండ ప్రాంతాలకు విద్యుత్, రహదారులు, త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణా నుంచి ఆంధ్రాలో కలసిన విలీన మండలాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం చినరాజప్ప

చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి ఏడాది జైలు

కాకినాడ లీగల్: చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి ఏడాది జైలు శిక్ష, రూ.3.86 లక్షలు జరిమానా, నష్టపరిహారం విధిస్తూ కాకినాడ మూడో అదనపు జ్యుడీషిల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కె. శ్రీహరి బుధవారం తీర్పు చెప్పారు. కాకినాడ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వద్ద నుంచి తూరంగికి చెందిన నున్న శివన్నారాయణ 2015లో రూ.మూడు లక్షలు వ్యాపార నిమిత్తం లోను తీసుకున్నాడు. బాకీతీర్చేందుకు 2016లో 3.32 లక్షల చెక్కు ఇచ్చాడు. అది బ్యాంక్‌లో వేయగా బౌన్స్ కావడంతో కంపెనీ ప్రతినిధి కోర్టును ఆశ్రయించారు. కోర్టు విచారణలో నిందితుడు శివన్నారాయణపై నేరం రుజువైంది.

మరోకేసులో వ్యక్తికి ఏడాది జైలు

చెల్లని చెక్కు ఇచ్చిన వ్యక్తికి ఏడాది జైలు, రూ.మూడు లక్షల 76వేల 500లు జరిమానా, నష్టపరిహారం విధిస్తూ కాకినాడ మూడో అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కె.శ్రీహరి బుధవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కాకినాడకు చెందిన వట్టూరి సత్యనారాయణ వద్ద నుంచి జి.మామిడాడకు చెందిన బొర్రా వీర వెంకట రమణ 2013లో రూ.2.50 లక్షలు అప్పు తీసుకున్నాడు. బాకీ తీర్చే నిమిత్తం 2015లో రూ.మూడులక్షల చెక్కు ఇచ్చాడు. చెక్కు బ్యాంక్‌లో వేయగా బౌన్స్ కావడంతో బాధితుడు కోర్టును ఆశ్రయించాడు. కోర్టు విచారణలో నిందితుడు వీరవెంకటరమణపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పై విధంగా తీర్పు చెప్పారు.

చితికిపోయాం భయ్యా



‘భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా’ అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.
– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

‘ఆయుష్ను’ పోయండి



‘సారూ.. ఆయుష్ను వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు’ అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.
– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra



వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ‘గ’నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



రైతు బతుకుల్

పాలు ప

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లంగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి
గుర్రంపై
యువత
స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ల్లో...

ంగిస్తా!


మెరిసిన
సంతోషం


గండబోయనపల్లె శివారులో
పాదయాత్రగా వస్తున్న
వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం :
చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

PLOT FOR SALE

■ **సంక్రాంతి భొనాంజ.** చ॥గ॥3999/-లకే DTCP ఫ్లాట్లు, రాజమండ్రి ఎయిర్ పోర్ట్ వద్ద & రాజానగరంలో వెంటనే ఇంటి నిర్మాణంనకు అన్ని హంగులతో తక్షణ రిజిస్ట్రేషన్‌కు సంక్రాంతి ఆఫర్ ప్లాట్లు. ఆఫర్ పరిమితం, లోన్‌సౌకర్యం కలదు. సం॥ 95422 65844. [R-301]

FLAT FOR SALE

■ **బొమ్మూరు, దానవాయిపేట** 3BR, E/F ఫ్లాట్, రాజమండ్రి - బాలాజీపేటలో 125చ॥గ॥ A.V.A. రోడ్‌లో 2BR, N/F ఫ్లాట్ అమ్మకమునకు కలవు. శ్రీగోపాల్ - 92466 57576 & 94939 67927 [R-1247]

Services

లీజుకు కావలెను

■ **Ten Tyres Rockbody 2014-17** Tippers-6, 6 Units 2016-17 Model-5 Tippers Earthwork కి, 200 మిషన్లు లీజుకి కావలెను. సెల్ : 96427 71999, 82971 39999. [R-154]

GOLD FINANCE



■ **బ్యాంకులు, ఇతర ప్రైవేటు** సంస్థలలో తాకట్టు పెట్టిన బంగారాన్ని మా డబ్బులతో విడిపించి ఈ రోజు మార్కెట్ రేటును బట్టి కొనబడును. క్యారెట్‌నుబట్టి రేటు. Cont: 87121 66616 [R-90]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■ **Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు** సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■ **బ్యాంకుల లోను ప్రైవేటు సంస్థలలోను** తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ నో చార్జేస్. సంప్ర: 8790624566 [C-884000]

HEALTH CARE



WEIGHT LOSS

■ **5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల** బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923767. [HA-15094]

మద్యపానం మానేయడం ఎలా?

■ **మద్యపానం మానేయడం ఎలా? బరువు** పెరగడానికి, తగ్గడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి: మెట్రోలాడ్జి, ఆర్.టి.సి.బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3,17 తేదీల్లో, కాకినాడ : శ్రీ రామప్పలాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 4, 18 తేదీల్లో మందులు. [V- 630]

AYURVEDIC

■ **శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల** బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

SAREES

■ **న్యూ ఇయర్, సంక్రాంతి స్పెషల్: కంచి పట్టు,** బెనారస్,ఉప్పాడ,ఇక్కత్, కలకత్తా వర్క్స్, సూరత్ క్యాట్‌లాగ్స్, ఆల్Fancyశారీస్, మ్యానిప్యాక్చరింగ్ రేట్‌కి లభించును. సూరత్, కలకత్తా, బెనారస్,బొంబాయి డైరెక్ట్‌గా Purchase చేయబడును. ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తలు సంప్ర:Sec-bad:7095930991,Hyd. : 91210 17798. E/G ద్వారపూడి :7337530467. [HA-1788]

Education

■ **D.Ed. (2017-19)** batch Regular. A few Seats available. Pz. Cont : K.S. Reddy M.A., M.A., M.Ed., Cell : 99898 02489 [R-857961]

■ **Inter/Degree One Sitting** Direct 10th, B.E, B.Tech, M.C.A, M.B.A, B.Ed, M.Ed, B.A, B.Com, Diploma & PG. Cont : 8184804474, 9703811166 . [P- 145]

Wanted

■ **అమలాపురంలో జాబ్ :** అనుభవం గల కంప్యూటర్ ఫ్యాకల్టీ, బ్యూటీషియన్, రిసెప్షనిస్ట్, డ్రైవర్లు కావలెను. సంప్ర॥ 93965 24187, 99084 13222 [R-857833]

■ **జిల్లాలో సూర్య కంపెనీ** (Govt.Rgd) ఆఫీస్‌లలో ASM, TL, BM జాబ్ చేయుటకు యువతీ యువకులు కావలెను. Q: 7th, 10th, ITI, డిప్లొమో (P/F). A: 17 to 25. నోఫీజు, రూంఫ్రీ. 95426 24788, 79811 29580. [R-0980640]

■ **నిడదవోలులోని మానసిక వికలాంగుల** పాఠశాలలో పనిచేయుటకు వార్డెన్స్ (స్త్రీలు) టీచర్స్, ఆయాలు అడ్మినిస్ట్రేటర్ కావలెను. సంప్ర : 94933 08199, 6281704979. [P- 5348]

■ **మీ ఇంటి వద్దనే ఉంటూ చేతి వ్రాత ద్వారా** ప్రతివారం అధిక ఆదాయం, (అందరూ అర్హులే) సంప్రదించండి: మధు సాయి సర్వీసెస్. 7097286317, 7097286312. [H-695926]

■ **ప్రముఖ Ltd కంపెనీలో పనిచేయుటకు సూపర్‌వైజర్లు,** టీంలీడర్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + రూం+భోజనం ఫ్రీ. Age : 18 to 35 సం॥. PH : 91005 93970,79976 63565. [V- 6164]

■ **మీ ఇంటివద్దనే వుంటూ రోజుకు 2 గం॥** చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్స్‌పై అడ్రసులు వ్రాస్తు వారం వారం అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. Ph: 97032 47369 [G-683]

■ **డైరెక్ట్ జాయినింగ్** నూతనంగా ప్రారంభించిన కం॥లో టింలీడర్స్, ఇంచార్జిలు, సూపర్‌వైజర్లు, I.T.I హెల్పర్లు కావలెను.జీతం 10,000 పైన + OTఅదనం, +బోనస్ 2 వేలు రూం+మీల్స్ ఫ్రీ Q: 5th toడిగ్రీ ఆన్‌లైన్ సం॥7095654878. [C-699310]

■ **Part/Full Time Business Opportunity** for all Mrktg/Rtd/Unemployees/House wifes for a free demo & Training. Phone : 89192 41179, 83746 28425 [V- 6167]

■ **Reliance, BigBazar** లోకి (సిట్టింగ్, నోటా రగెట్ జాబ్స్) రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్స్ కావలెను. M/F, Q:SSC/డిగ్రీ. 19-28, సంప్ర : 8019234005. [P- 926217]

■ **జాబ్ గ్యారెంటి మీ జిల్లాలో** నూతనంగా ప్రారంభించిన కం॥లో సూపర్‌వైజర్లు, టింలీడర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్లు కావలెను. జీ॥10,000 పైన OT+బోనస్ 2వేలు రూం+మీల్స్ ఫ్రీ సం॥ 9703417043, 8367642170 [C-699302]

■ **మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు** సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI ఆల్‌ట్రేడర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57729. [V- 306]

■ **గన్నవరం, రేణిగుంట, విశాఖపట్నం,** రాజమండ్రి, HYDలో పనిచేయుటకు లోడింగ్ సూ॥వైజర్స్-64, హౌస్‌కీపింగ్ సూ॥వైజర్స్-52, ట్రాలి సూ॥వైజర్స్-48, లోడర్స్ స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age:18-35, Q: 7th- డిగ్రీ రూం+మీల్స్ ఫ్రీ. 95423 73962, 95423 27384 [G-551]

■ **రాజమండ్రి, విశాఖపట్నం, రేణిగుంట, గన్నవరం,** Hydలలో పనిచేయుటకు సూ॥వైజర్స్, లోడర్స్, లోడింగ్ సూ॥వైజర్స్, హౌస్ కీపర్స్, ట్రాలీ సూ॥వైజర్స్, ఇన్‌చార్జెస్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,500 OTతో 18,000/- బోనస్ 2 వేలు రూం+భో॥ఫ్రీ. ఫోన్ : 99894 05910 / 77996 87165. [V- 304]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నియామకం



కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా విధానాన్ని ప్రారంభిస్తున్న జేసీ మల్లికార్జున

కాకినాడ రూరల్: జిల్లాలోని గ్రామీణ ప్రజలకు వంట గ్యాస్ సరఫరా కోసం ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నియామకం కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా విధానం ద్వారా చేపట్టామని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. బుధవారం కలెక్టరేట్ విధాన గౌతమీ సమావేశ మందిరంలో జిల్లాలోని 15 ప్రాంతాల్లో ఐఓసీ, హెచ్‌పీ, భారత్ పెట్రోలియం ఏజెన్సీల్లో ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల ఎంపిక కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా విధానం ద్వారా జేసీ మల్లికార్జున ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో వారి పేర్లు కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ సఫిలింగ్ ద్వారా ఎంపికైన ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నియామకం చేపట్టినట్లు వివరించారు. జిల్లాలో వివిధ ఏజెన్సీలకు సంబంధించి 72 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ప్రజలకు వంట గ్యాస్ సరఫరా చేపడుతున్నామని, ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 16 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల నియామకం చేపట్టడం ద్వారా మహిళలకు సరఫరా చేస్తున్న దీపం కనెక్షన్లకు వంట గ్యాస్ కొరత లేకుండా సరఫరా చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో నూతనంగా మంజూరైన పెనుకూరి, కోటనందూరు, అడ్డతీగల, జడ్డంగి, గోకవరం, ఉప్పలగుప్తం, గంగవరం, అంతర్వేది, రౌతులపూడి, చింతూరు, కత్తిపూడి, రంగంపేట, పెదమల్లాపురం, నెల్లిపూడి, వరరామచంద్రపురం ప్రాంతాల్లో రిజర్వేషన్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులను కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రాలో సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ జిల్లా మేనేజరు కె.కృష్ణారావు, ఐఓసీ డీజీఎం ఎ.కె.నాయిక్, హెచ్‌పీసీఎల్, డీజీఎం ఎన్. శ్రీనివాసరావు, హెచ్‌పీసీఎల్, ఏరియా సేల్స్ మేనేజర్ రవికుమార్ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ టెరిటరీ మేనేజర్ బి.రమేష్, సెల్స్ ఆఫీసర్ నితిన్ థాంసన్, హెచ్‌పీసీ డిప్యూటీ మేనేజర్ శ్యామ్‌సుందర్, ఐఓసీ అసిస్టెంట్ మేనేజరు కిరణ్‌చంద్, ఎన్‌ఐసీ అధికారి ఉస్మాన్, సివిల్ సప్లయీస్ అధికార్లు, ఎంపికైన ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ మేళా

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

దానవాయిపేట (రాజమహేంద్రవరం సిటీ): ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉద్యోగమేళా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ తెలిపారు. బుధవారం ఆయన రాజమహేంద్రవరం విచ్చేసిన సందర్భంగా స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్డ్ కులాలు ,షెడ్యూల్డ్ తెగల నిరుద్యోగ యువతకు ఈనెల 5, 6 తేదీల్లో ఉద్యోగ మేళాలు నిర్వహిస్తామన్నారు. 5వ తేదీన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో, ఆరో తేదీన అమలాపురం ప్రసిద్ధ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ ఉద్యోగ మేళాను నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. వికాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వీఎన్‌న్ రావు మాట్లాడుతూ ఈ ఉద్యోగ మేళాకు సుమారు 40 సంస్థలు హాజరువుతున్నాయని, పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు మేళాలో పాల్గొనవచ్చన్నారు. బయోడేటా, ఫొటోలతో హాజరు కావాలన్నారు.

5న రైల్వే జీఎం వినోద్‌కుమార్ యాదవ్ జిల్లాకు రాక

- ట్రయల్ రన్ నిర్వహించిన డీఆర్‌ఎం ధనంజయులు
- ముస్తాబవుతున్న ప్రధాన రైల్వే స్టేషన్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీఆర్‌ఎం ధనంజయులు

రాజమహేంద్రవరం సిటీ : సికింద్రాబాద్ రైల్వే జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ జిల్లా పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ లో బుధవారం విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ ధనంజయులు వివిధ శాఖల అధికారులతో కలసి ట్రయల్ రన్ నిర్వహించారు. రైల్వే జీఎం పర్యటనలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల ఐదో తేదీన జిల్లాలోని కాకినాడ, సామర్లకోట, అనపర్తి రైల్వేస్టేషన్లలో జీఎం వినోద్‌కుమార్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రైల్వే స్టేషన్ అన్ని విభాగాలు ముస్తాబు చేశారు. స్టేషన్ ఆవరణలో కొత్త రోడ్ ఏర్పాటు చేశారు.కొత్త రంగులు అద్దారు. డీఆర్‌ఎమ్ మాట్లాడుతూ జీఎం పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జీఎమ్ పర్యటించే పర్మినెంట్ వే కార్యాలయం, ట్రాక్, ప్లాట్‌ఫామ్, రైల్వే స్కూల్, రైల్వే క్వార్టర్స్, క్రూ కంట్రోలర్ కార్యాలయం, హెల్త్ యూనిట్ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈయన వెంట సీనియర్ డీఎంఓ చైతన్య, సీనియర్ డీఈఎన్ ప్రసాద్, డీసీఎం చంద్రశేఖర్, ఎన్ హరికృష్ణారెడ్డి, స్టేషన్ మేనేజర్ ప్రభాకర్, స్టేషన్ చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ కేశవభట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని దర్శించిన రెవెన్యూ చీఫ్ సాంబశివరావు

అన్నవరం: (ప్రత్తిపాడు): రెవెన్యూ చీఫ్ స్పెషల్ సెక్రటరీ, టీటీడీ పూర్వపు ఈఓ డి. సాంబశివరావు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం సాయంత్రం రత్నగిరిపై శ్రీ సత్యదేవుని వ్రతమాచరించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఈఓ ఎం .జితేంద్ర ఆధ్వర్యంలో పండితులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేయగా ఈఓ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.ఆలయ ఏఈఓ వైఎస్సార్ మూర్తి, సూపరింటెంట్‌లు సత్తెబ్బాయి, గొల్లు సత్యనారాయణ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ కూడా పాల్గొన్నారు.

'ఆదిత్య' ఆధ్వర్యంలో స్టాటిస్టిక్స్ ఒలింపియాడ్

బాలాజీచెరువు (కాకినాడసిటీ): ఆదిత్య డిగ్రీకళాశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్ -17 పరీక్ష నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ యుగంధర్ బుధవారం తెలిపారు. ఒలింపియాడ్ పరీక్షకు జూనియర్ స్థాయిలో 9, 10 తరగతులు, సీనియర్ విభాగంలో ఇంటర్‌మీడియట్, డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు నిర్వహిస్తున్నామని, పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి ప్రథమ బహుమతి రూ.10వేలు ,ద్వితీయ బహుమతి రూ.7వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు అందజేస్తున్నామన్నారు. పరీక్ష కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తామని, పరీక్ష ఫీజుగా వంద రూపాయలు చెల్లించాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆదిత్య కళాశాలలో సంప్రదించవచ్చని తెలిపారు.

ముందు జాగ్రత్తలతో అధిక దిగుబడి



వరినాట్లకు నారు సిద్ధం చేస్తున్న దృశ్యం

● రబీ వరి సాగులో సస్యరక్షణ కీలకం ● వ్యవసాయాధికారి సునీత

ఆత్రేయపురం: రబీ వరినాట్లు వేసేటపుడు రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని ఆత్రేయపురం మండల వ్యవసాయాధికారి కె.సునీత సూచించారు. వరి ఆకు మూనలు తిరిగేటపుడు జాగ్రత్తలు తీసుకుంటే చీడపీడల బారిన పడకుండా పైరును కాపాడుకోవచ్చునన్నారు. రెండు వారాల ముందుగా పొలాన్ని దమ్ము చేసి వరినాట్లు వేసేందుకు సిద్ధం చేసుకోవాలి. మడిలోంచి వరి నారు సేకరించేందుకు వారం రోజుల ముందుగా సెంటు నారుమడికి కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు 160 గ్రాముల చొప్పున తప్పనిసరిగా వేయాలి. ఖరీఫ్ పంటను యంత్రంతో కోయడం వల్ల వాటి ద్వారా వచ్చిన గడ్డి పోగులు రబీ నాట్లు వేసే సమయానికి కూడా చీకవు. దీనివల్ల రబీలో వరి మూనలు త్వరగా తయారు కావు. అందువల్ల వరిలో కాయ దమ్ముకు, పంట దమ్ముకు మధ్య రెండు వారాల వ్యవధి ఉండేలా రైతులు జాగ్రత్తలు వహించాలి. రబీలో వరి పంటకు భాస్వరం ఎరువు ఎకరానికి 225 కిలోలు, యూరియా 155 కిలోలు, పొటాష్ 40 కిలోలు వేసుకోవాలి. భాసర్వం మొత్తం ఎరువు, యూరియా 50 కిలోలు, పొటాష్ 20 కిలోలు విధిగా పంట దమ్ములో వేయాలి. ఎరువులు వేసిన 48 గంటల తరువాత ఎకరానికి 40 కిలోల జింక్ సల్ఫేట్ వేయాలి. నాలుగు నుంచి ఆరు అకులు కలిగిన ఆరోగ్యవంతమైన వరి నారును రెండు నుంచి మూడు సెంటీమీటర్ల లోతున నాటు కోవాలి. నాట్లు వేసే సమయంలో నీరు తక్కువగా ఉండడమే మంచిది. వరినాట్లను లోతుగా వేయడం వల్ల పిలకలు తక్కువగా వస్తాయి. నాట్లు వేసిన ఐదు, ఆరు రోజుల్లో విధిగా కలుపు మందులు పిచికారీ చేయాలి. ఫెడరో సల్ఫ్యూరాన్ ఇథైల్ 80 నుంచి 100 గ్రాములు ఎకరానికి , ఆక్సీడయార్జిల్ 30 నుంచి 40 గ్రాములు 20 కిలోల ఇసుకలో కలిపి పొలంలో చల్లాలి. చల్లిన 24 గంటల వరకూ మడిలోని నీరు బయటకు రాకుండా చూసుకోవాలి. రసాయన ఎరువులు వేసేటపుడు నీరు లేకుండా బురద పదును ఉండేలా జాగ్రత్త వహించాలి.



మండల వ్యవసాయాధికారి సునీత

కలుపు నివారణ

వెదజల్లు విధానంలో వరి విత్తనాలు చల్లిన మూడు నుంచి ఐదు రోజులకు పది లీటర్ల నీటికి 75 మిల్లీ లీటర్ల బెంథియోకార్బ్ లేదా 80 మిల్లీ లీటర్ల బుటాక్లోర్ కలిపి నారుమడిలో పిచికారీ చేయాలి. దీనివల్ల ఊద వంటి కలుపును నిర్మూలించవచ్చు. కలుపు మందు పిచికారీ చేసేటపుడు మడిలో నీటిని తీసివేయాలి.కలుపు ఎక్కువగా ఉంటే విత్తనాలు చల్లిన 15వ రోజున 10 లీటర్ల నీటిలో 20 మిల్లీలీటర్ల చొప్పున సైహలోఫాస్ బ్యూటైల్ కలిపి పిచికారీ చేయాలి. కలుపు మందు వాడేటపుడు రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పాటించాలి.

చీడపీడల నివారణకు

విత్తనాలు చల్లిన 12–14 రోజుల తర్వాత ఆకులపై మొవ్వ పురుగు గుడ్లు కన్పించే అవకాశం ఉంది. లేదా ఉల్లికోడు, తాటాకు పురుగు, తామర పురుగు కన్పించవచ్చు. వాటి నివారణకు లీటరు నీటికి 1.6 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ లేదా 2.5 మిల్లీ లీటర్ల క్లోరిపైరిఫాస్ లేదా రెండు మిల్లీ లీటర్ల క్వినాల్‌ఫాస్ చొప్పున కలిపి పిచికారీ చేయాలి. నారు తీయడానికి వారం ముందు 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ –3జీ గుళికలు లేదా 250 గ్రాముల ఫోరేట్ 10జీ గుళికలు వేస్తే మొవ్వ పురుగు, ఉల్లికోడు తెగులును అరికట్టవచ్చు. పొడ, కాండం కుళ్లు తెగుళ్ల బారి నుంచి వరి పంటను నుంచి కాపాడుకోవాలంటే పరిసరాలను కలుపు లేకుండా చూసుకోవాలి.

డీఆర్‌యూసీసీ సభ్యునిగా ఫణీశ్



ఫణీశ్

కాకినాడ రూరల్: జిల్లా, కోకనాడ ప్రయాణికుల సంఘం కార్యదర్శి అడ్డూరి ఫణీశ్ రవిరాజ్‌కుమార్ దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ (డీఆర్‌యూసీసీ) సభ్యునిగా నియమితులైనట్టు ఆ సంఘం అధ్యక్షుడు వై.డి.రామారావు బుధవారం తెలిపారు. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శి నుంచి ఉత్తర్వులు ఫణీశ్ అందుకున్నారన్నారు. ఫణీశ్ ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా, కోకనాడ టౌన్ పాసంజర్స్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్నారన్నారు. తమ సంఘం సభ్యుడు రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీలో సభ్యునిగా నియమితుల కావడం తమకెంతో ఆనందంగా ఉందని వైడీ రామారావు అన్నారు. రెండు సంవత్సరాల పాటు ఈ హోదాలో ఫణీశ్ కొనసాగుతారని, ప్రయాణికులకు మౌలిక సదుపాయాల కల్పనకు ఫణీశ్ కృషి చేయగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఫణీశ్ పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

నేడు అంధ ఉద్యోగుల ఆన్‌డ్యూటీ

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని రాజీవ్‌విద్యామిషన్ గురువారం నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొనే అంధ ఉద్యోగులకు ఆన్‌డ్యూటీగా ప్రకటిస్తూ డీఇఓ అబ్రహం బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాలను జిల్లాలోని డీవైఈవోలు, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు గమనించాలన్నారు.

ప్రకృతి విపత్తుల నివారణకు ప్రత్యేక టీం

ఏపీఎస్పీ థర్డ్ బెటాలియన్ కమాండెంట్ కోటేశ్వరరావు

కాకినాడ రూరల్: కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచనలు, ఐజీపీ ఆదేశాలపై ఏపీఎస్పీ థర్డ్ బెటాలియన్‌లో 90 మందికి రాష్ట్ర విపత్తుల నివారణ బలగాల నిమిత్తం శిక్షణ ఇచ్చామని ఏపీఎస్పీ థర్డ్ బెటాలియన్ కమాండెంట్ జె.కోటేశ్వరరావు బుధవారం విలేకర్లకు తెలిపారు. అత్యంత కఠినమైన శిక్షణ కోసం 90 మందిని పూణే, ఢిల్లీ, పంజాబ్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో శిక్షణ ఇప్పించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఏ విపత్తులు ఎదురైనా తక్షణమే నివారించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రకృతి వైపరీతాలైన తుపానులు, భూకంపాలు, వరదలు, భవనాలు కూలిన సమయంలోను వీటిని ఎదుర్కొంటారన్నారు. ప్రజలు ఆపద సమయాల్లో ఉన్నప్పుడు వారిని రక్షించేందుకు అవసరమైన విధంగా శిక్షణ పొందారన్నారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఎక్కడ ఏ విపత్తు జరిగినా బలగాలు వెళ్లి సహాయ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా సిద్ధం చేశామని కోటేశ్వరరావు వివరించారు. కాగా ఈ బలగాలను తయారు చేసి మంచి శిక్షణను ఇప్పించిన బెటాలియన్ కమాండెంట్ జె.కోటేశ్వరరావును, అడిషనల్ కమాండెంట్ ఎం.నాగేంద్రరావును కలెక్టర్ కార్తికేయ మిశ్రా అభినందించారు.

మెప్మా పీడీ రత్నబాబు బదిలీ

కాకినాడ: మెప్మాపీడీ కేవీకే రత్నబాబు బదిలీ అయ్యారు. ఈ మేరకు జీవో ఆర్టీనంబర్–7 ద్వారా ప్రణాళికశాఖ కార్యదర్శి సంజయ్‌గుప్త నుంచి బుధవారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రణాళికశాఖలో జాయింట్ డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్న రత్నబాబు మెప్మా పీడీగా ఏడాది డిప్యూటేషన్‌పై ఇక్కడ పనిచేస్తున్నారు. ఆయన డిప్యూటేషన్ కాలపరిమితి పూర్తికావడంతో బదిలీ చేసి సెక్రటేరియట్‌లోని ప్రణాళికా విభాగంలోరిపోర్టు చేయాల్సిందిగా ఆదేశాల్లో పేర్కొన్నారు.

గ్యాస్ లీక్ ఘటనలో గాయపడిన మరో వ్యక్తి మృతి

రావులపాలెం (కొత్తపేట): మండలంలోని ఈతకోటలో గత నెల 28న ఒక ఇంటిలో సిలిండర్ నుంచి గ్యాస్ లీకై సంభవించిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో మరో వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై సీహెచ్ విద్యాసాగర్ తెలిపారు. ఈ ప్రమాదంలో 11 మంది గాయపడిన విషయం తెలిసిందే. వీరిలో తీవ్రంగా గాయపడిన ఐదుగురు కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వీరిలో మండా వెంకటేశ్వరరావు(38) సోమవారం రాత్రి మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా బుధవారం తీవ్ర గాయాలతో ఆదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పెనుమాక వెంకటకృష్ణారావు(52) కూడా మృతిచెందాడు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. వెంకటకృష్ణారావు ఘటన జరిగిన ఇంటి యజమాని మోటూరి పోలయ్యకు సమీప బంధువు ఆ రోజు మోటూరి లక్ష్మీ గ్యాస్ లీకవుతుందంటూ కేకలు వేయడంతో పక్క ఇంట్లో ఉండే కృష్ణారావు అక్కడకు చేరుకున్నాడు. మంటల్లో చిక్కుకుని తీవ్రంగా గాయపడ్డాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

నేడు మత్స్యకారుల నిరసన, రిలే దీక్ష

రామారావుపేట (కాకినాడ సిటీ): మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని తక్షణం అమలు చేయాలంటూ జాతీయ మత్స్యకారుల సంఘం (నెప్) జిల్లా అధ్యక్షుడు కొల్లు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేయనందుకు నిరసనగా కాకినాడలోని బాలాజీచెరువు సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు గురువారం ర్యాలీ నిర్వహించనున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం రిలే దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వెంటనే మత్స్యకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, లేదంటే జాతీయ మత్స్యకారుల సంఘం ప్రతినిధులు, మత్స్యకార ప్రజలతో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేయనున్నట్టు పేర్కొన్నారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు 40 మంది ఎంపిక

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): శ్రీకాకుళం జిల్లాలో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకూ నిర్వహించే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి 40 మంది ఎంపికయ్యారని జిల్లా అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి ఎం.బాపిరాజు బుధవారం తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభ చూపినవారు ఈ నెల 21వ తేదీ నుంచి జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బి.సత్యనారాయణ, జిల్లా కోశాధికారి వెంకటరమణ, గోపి, జానకి రామయ్య అభినందించారు.

విద్యుత్ ఉద్యోగుల ధర్నా



రాయుడుపాలెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యుత్ కార్మికులు

కాకినాడ రూరల్: ట్రాన్స్‌కో, డిస్కంల డివిజన్ ఇంజనీర్ కార్యాయాల ఎదుట విద్యుత్‌శాఖ ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పనికి సమాన వేతం ఇవ్వాలని, తెలంగాణ తరహాలో ఆంధ్రలో పనిచేస్తున్న కార్మికులను విలీనం చేయాలని, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత, ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఈ ఏవీ రమణకు డిస్కం డీఈ జీ ప్రసాద్‌లను కలసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమలో సామర్లకోట, పెద్దాపురం, వేట్లపాలెం, మాధవపట్నం, పిఠాపురం, గొల్లప్రోలు, జి.మామిడాడ, కరప, కాజులూరు, తిమ్మాపురం, కాకినాడ రూరల్, అర్బన్ విద్యుత్ సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్న కార్మికులు పీక్‌లోడ్, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్లు కలెక్టర్లు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎం.రవిశంకర్, బి.వెంకటేష్, టి.గంగరాజు, ఎ.దొరబాబు, ఎల్.కొండలరావు, పి.సతీష్, బసవేశ్వరరావు, టి.ప్రశాంత్, ఎ.దొరబాబు, ఎ.రాహూల్ వివిధ ప్రాంతాల కార్మికులు పాల్గొన్నారు.

10న పీఎఫ్ కార్యాలయంలో భవిష్యనిధి అదాలత్

రాజమహేంద్రవరం సిటీ : ప్రాంతీయ ఫావిడెంట్ సంస్థ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీన భవిష్యనిధి అదాలత్ నిర్వహించనున్నట్లు ప్రాంతీయ అధికారి నందరామ్‌మీనా బుధవారం ప్రకటించారు. ఈ అదాలత్‌లో ఉద్యోగులు, యజమానులు, పరిహారం, విన్నపాలు, ఫిర్యాదులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.

నాలుగు రోజులుగా ఎక్కడి ఓడలు అక్కడే

బార్జీల వివాదం–నిలిచిన ఎగుమతులు

కాకినాడ: యాంకరేజ్ పోర్టు నుంచి ఆఫ్రికా దేశాలకు వెళ్ళాల్సిన బియ్యం ఎగుమతులకు బ్రేక్ పడింది. గడచిన నాలుగు రోజులుగా బాడ్జీ యజమానులు, కార్మికుల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఎగుమతులకు అవరోధంగా మారింది. దీంతో లోడింగ్ కోసం యాంకరేజ్‌పోర్టులో వేచి ఉన్న ఓడలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోర్టు వర్గాల సమాచారం ప్రకారం కార్మికులకు చెల్లించే వేతనాల విషయంలో బార్జీ యజమానులతో వివాదం నడుస్తోంది. ఈ వివాదం కొలిక్కి రాకపోవడంతో నాలుగు రోజులుగా బార్జీలు అన్నీ స్తంభించి పోయాయి. దీంతో వివిధ దేశాలకు యాంకరేజ్‌పోర్టు నుంచి ఎగుమతి కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక్కడి నుంచి సముద్రంలోని ఓడలకు సరుకులను చేరవేసేందుకు ప్రధానమైన బార్జీలు నిలిచిపోవడంతో ఈ ప్రభావం ఎగుమతులపై పడింది. రోజుల తరబడి నౌకలు నిలిచిపోవడంతో ఎగుమతిదారులు కూడా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొందంటున్నారు. పోర్టు ఆధారిత వర్గాల సమాచారం ప్రకారం నౌక నిలిచిపోతే ఒక్కరోజుకు సుమారు రూ.10వేల డాలర్లు నష్టం కలుగుతుంది. ఇలా నాలుగు నుంచి ఐదు నౌకలు నిలిచిపోవడంతో నష్టంతోపాటు ఇక్కడ ఏర్పడే వివాదాల వల్ల సరుకు రవాణా ఇతర రేవులకు తరలిపోయే ప్రమాదం కూడా ఉందన్న వాదన పోర్టు వర్గాల్లో నెలకొంది. దీంతో చాంబర్ ఆఫ్ కామర్స్, బార్జి యజమానులు, కస్టమ్స్ అధికారులు సమావేశమై సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఆయా వర్గాలతో సమస్య సానుకూలంగా పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తున్నారు.

క్రైం కార్నర్

గుర్తు తెలియని వ్యక్తి మృతి


వ్యక్తి మృతదేహం

రాజమహేంద్రవరం క్రైం: సుమారు 40 ఏళ్ల వ్యక్తి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా ఉన్న బస్టాండ్‌లో మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు రాజమహేంద్రవరం వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వవచ్చు.

మహిళ మెడలో గొలుసు చోరీ

ఇన్నీసుపేటకు చెందిన చెక్కా లక్ష్మి ఇంటికి ఈ నెల 2వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి వచ్చి చంద్రన్న బీమా పథకంలో రూ.లక్ష రుణం ఆమె కుమారుడి పేరున వచ్చిందని చెప్పి.. ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువెళ్లాడు. మళ్లీ కొద్దిసేపటికి వచ్చి ఆమెను ఇన్నీసుపేటలోని ఆంధ్రా బ్యాంక్ వద్దకు తీసుకువెళ్లి ఫొటో తీస్తూ.. ‘ నీ మెడలో బంగారు గొలుసు ఉంది. దీనిని చూస్తే లోను మంజూరు కాదని చెప్పాడు’. దీంతో లక్ష్మి తన మెడలోని రెండున్నర కాసుల బంగారుగొలుసును అతడికి ఇచ్చింది. అనంతరం దానితో పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

వ్యక్తికి గాయాలు

అన్నపూర్ణమ్మపేటకు చెందిన యర్రా బ్రహ్మాజీ ఈ నెల ఒకటో తేదీన మోటారు సైకిల్‌పై వెళుతుండగా డీఎంహెచ్ స్కూల్ వద్ద ఎదురుగా వచ్చిన మోటారు సైకిల్ ఢీకొంది. ఈ ఘటనలో బ్రహ్మాజీ తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

దీక్షా శిబిరం ధ్వంసంపై ఫిర్యాదు

రాజమహేంద్రవరం క్రైం: స్థానిక 44, 47 డివిజన్లలోని ఇందిరా సత్యనగర్ వాసులు 22 రోజులుగా కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. స్థానికులు అక్కడకు చేరుకోవడంతో నిందితులు పరారయ్యారు. అనంతరం స్థానికులు బుధవారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి కొల్లివెలసి హారిక, కాంగ్రెస్ నగర అధ్యక్షులు ఎన్‌వీ శ్రీనివాస్, లోక్‌సత్తా నాయకుడు ఎంవీ రాజ గోపాల్, సామాజిక వేత్త దేశిరెడ్డి బలరామ్ నాయుడు తదితరుల ఆధ్వర్యంలో త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రాజ్యలక్ష్మి కళాశాలలో సంక్రాంతి సంబరాలు


వేడుకలలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ఉమాదేవి, విద్యార్థినులు


కేక్ కట్ చేస్తున్న మేడపాటి షర్మిలారెడ్డి

రాజమహేంద్రవరం కల్చరల్:

పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు, సీసీసీ చానల్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కందుకూరి రాజ్యలక్ష్మి మహిళా డీఎడ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు, ఫ్రెషర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఉమాదేవి మాట్లాడుతూ అచ్చ తెలుగు సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని అన్నారు. గంగిరెద్దు మేళం, భోగిమంటలు, విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు సంప్రదాయ వస్త్ర ధారణతో ముగ్గులపోటీలలో పాల్గొన్నారు. అనంతరం ర్యాంప్ వాక్ చేశారు. విజేతలకు ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు బహుమతులను అందించారు. యాంకర్ చోటు పాల్గొన్నారు. తెలుగు అమ్మాయి పోటీలలో వరుసగా శ్రీలలిత, సంతోషి, తన్మయి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ముగ్గుల పోటీలలో దేవిక, నాగలక్ష్మి, ఝాన్సీ విజయం సాధించారు.

ఘనంగా సావిత్రీబాయి ఫూలే జయంతి

దానవాయిపేట:

మొదటి భారతీయ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి ఫూలే జయంతిని బుధవారం నగరంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. నగర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మజ్జి అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంఘాల సమాఖ్య చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు, మార్గాని రామకృష్ణ గౌడ్, నరవ గోపాలకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. మూల్ నివాసీ సంఘ్ ఆధ్వర్యంలో గణేష్ చౌక్ లోని బీసీ బాలికల వసతి గృహంలో జయంతి వేడుకలు జరిగాయి. సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి నయనాల కృష్ణారావు, డిప్యూటీ ఎంహెచ్‌వో పి.కోమల ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. దళిత హక్కుల నాయకులు కొంకి రమేష్ ఆధ్వర్యంలో భాస్కర్ నగర్‌లో సావిత్రీబాయి జయంతి నిర్వహించారు. ఐ.రాంబాబు, నక్కా వెంకటరత్నం, ఎమ్. ఉమాకుమార్ పాల్గొన్నారు.

కోటగుమ్మం: దానవాయిపేటలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో సావిత్రీబాయి జయంతిని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వసతి గృహం అధికారి ఎండీపీ కృపావరం, నాయకులు భరణి, టీబీ రాజేంద్ర ప్రసాద్, కోరుకొండ చిరంజీవి, పి.ఆనంద్, రామారావు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన నిరాహార దీక్ష

కోటగుమ్మం: ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపచేయాలని డిమాండ్ చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారంతో రెండోరోజు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు వైరాల అప్పారావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపచేయాలన్నారు.

రక్తదాన శిబిరం

తాడితోట: ప్రకాష్ నగర్‌లోని ఆల్ – అమీర్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బ్లడ్‌బ్యాంక్ ఇన్‌చార్జి డాక్టర్ ఆర్.మాధవి, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, రాజేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రాంప్రసాద్ బాబు పాల్గొన్నారు.

లేపాక్షి ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభం



బుద్ధుని విగ్రహాలు, ఇతర బొమ్మలు

రాజమహేంద్రవరం కల్చరల్: ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థకు చెందిన లేపాక్షి నగర శాఖ ఆధ్వర్యంలో బుధవారం దానవాయిపేటలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో చేనేత, హస్తకళల ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఒడిశా, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి కళాకారులు తమ హస్తకళావస్తువులను అమ్మకాలకు ప్రదర్శించారు. ఫాయిల్ పేపరుపై చిత్రీకరించిన దేవతల చిత్రాలు, తాళపత్రాలు, సిల్కు వస్త్రాలపై సహజమైన రంగులలో చిత్రీకరించిన దేవతా చిత్రాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఏటి కొప్పాక బొమ్మలు, కలంకారీ వస్తువులు, రుద్రాక్షలు, చేనేత వస్త్రాలు, బొబ్బిలి వీణలు, గిఫ్ట్ ఆర్టికల్స్ తదితర వస్తువులు అమ్మకానికి లభ్యమవుతున్నాయి. పూర్తిస్థాయిలో స్టాళ్లు గురువారం సాయంత్రానికి సిద్ధమవుతాయని ఆశిస్తున్నామని నగరశాఖ మేనేజర్ షేక్ సిరాజుద్దీన్ తెలిపారు. ఈనెల 13వ తేదీ వరకు ప్రదర్శన, అమ్మకాలు కొనసాగుతాయన్నారు.

సాక్షి.. సినిమా



శ్యామల :	మళ్లీరావా
కుమారి :	ఎంసిఎ
అనుశ్రీ :	ఒక్కక్షణం
రంభ :	2 కంట్రీస్
ఊర్వశి :	మళ్లీరావా
మేనక :	జుమంజి
గీతా అప్సర :	ఎంసిఎ
అశోక :	ఎంసిఎ
స్వామి :	హలో
సూర్య :	ఒక్కక్షణం
సూర్యమినీ :	జుమంజి
నాగదేవి :	జవాన్
శివజ్యోతి :	2 కంట్రీస్
రాజా :	ఎంసీఎ

నామవరం

వీఎస్ మహల్ :	ఎంసిఎ

ధవళేశ్వరం

మురళీకృష్ణ :	హలో

కడియం

వెంకటసూర్య:	ఎంసిఎ
విజయ :	ఒక్కక్షణం

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?

పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అధివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.


జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.
కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A

B

C

D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.


First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.



3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt
C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these





3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!



తెలుగు సంప్రదాయ వస్త్రాలతో నృత్యాల వెలుగులు



అయ్యగారికి నమస్కారాలతో గంగిరెద్దు విన్యాసం



వడ్లు దంచుతూ...

బీవీసీలో సంక్రాంతి సంబరం



ముగ్గులుపెడుతున్న ఇంజినీరింగ్ విద్యార్థినులు

భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులు తెలుగు సంప్రదాయ వస్త్రాలు ధరించి బుధవారం సందడి చేశారు. రంగవల్లులు తీర్చిదిద్ది గొబ్బెమ్మలు పెట్టి ముగుల్గు వేశారు. డూడూ బసవన్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గాజుల అలంకరణ, మెహందీ, గోరింటాకు పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు విభిన్న రీతుల్లో గోరింటాకులతో హస్త అలంకరణ చేశారు. సంక్రాంతి పిండి వంటలు చేసి అందరికీ వడ్డించారు. కోడి పందాలు కనువిందుచేశాయి. కళాశాల అధినేత బోనం కనకయ్య, చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ సతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎం.వి.ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ఎం.సి.ఎస్.మదన్ ఎం.జె. కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. – అమలాపురం రూరల్

వలస జీవనానికి ప్రకృతే ఊయల



రోడ్డు పక్కన కట్టిన ఊయల్లో చిన్నారిని లాలిస్తున్న తల్లి

నిద్ర సుఖమెరగదు నిజమే...నిత్యం కష్టజీవులకు నిద్రలోనూ సుఖముండదనడానికి ఈ చిత్రమే దర్పణం. వలస కార్మికులకు ప్రకృతే ఊయల. ఎక్కడ పని చేస్తే ఆ పక్కనే ఉన్న చెట్టో, పుట్టనో ఆధారం చేసుకొని ... ఊయలగా మార్చి ... పసి పాపలను నిద్ర పుచ్చే ప్రయత్నం చేస్తారు. రాయవరంలో రోడ్డు పక్కనే వలస కార్మికురాలు తన చిన్నారిని రెండు ఇనుప ఊచలకు గోనె సంచిని తాళ్లు కట్టి ఊయల ఊపుతూ నిద్రపుచ్చుతున్న సమయంలో 'సాక్షి' కెమెరా క్లిక్‌మంది. – రాయవరం (మండపేట)



ఎండలోనే నిద్రపోతున్న పసిపాప

అంతర్జాతీయ రంగోత్సవ్ పోటీల్లో ప్రసాద్‌కు ప్రథమ బహుమతి



ప్రసాద్‌కు ప్రథమ బహుమతి అందజేసి సత్కరించిన దృశ్యం

సామర్లకోట (పెద్దాపురం): ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో డిసెంబరు 30,31, జనవరి ఒకటో తేదీల్లో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి రంగోత్సవ్ పోటీల్లో సామర్లకోటకు చెందిన ప్రముఖ నృత్య కారుడు అలమండ ప్రసాద్ నృత్య విభాగంలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరాఖండ్ ప్రభుత్వం యూనివర్సల్ సాంస్కృతిక సోధ్ నాట్య అకాడమీలు అంతర్జాతీయ స్థాయిలో మూడు రోజులపాటు పోటీలను నిర్వహించారన్నారు. ఈ పోటీల్లో పలు దేశాలు, రాష్ట్రాలకు చెందిన కళాకారులు, నృత్యకారులు హాజరైనట్లు తెలిపారు. యూనివర్సల్ సాంస్కృతిక సోధ్ నాట్య అకాడమీ చైర్మన్ తోమర్, కార్యదర్శి డాక్టరు అనూజ్ రాజ్‌పుట్, శ్రీ రాధాకృష్ణ కూచిపూడి కళాక్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గొరుగొంతు బధరీ నారాయణ, ప్రముఖ నృత్య గురువు బి.ఉమా జయశ్రీ తదితరులు పాల్గొన్నారని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రసాద్‌కు ప్రథమ బహుమతి అందజేసి ఘనంగా సత్కరించారు. కూచిపూడి, భరత నాట్యం, కథక్, కథాకళి, ధింసాలతోపాటు నాటిక పోటీలను ఏర్పాటు చేశారని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన ప్రసాద్‌ను పలువురు అభినందించారు.

7న యానాంలో బాడీబిల్డింగ్ సెలక్షన్స్

తాడితోట (రాజమహేంద్రవరం): యానాం బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 7వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు బాడీ బిల్డింగ్ సెలక్షన్స్ జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ అడ్డూరి వెంకట రమణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ మాస్టర్, ఫిజికల్ చాలెంజ్ బాడీ బిల్డింగ్ సెలక్షన్స్ ఎనిమిది విభాగాల్లో జరుగుతాయని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపికైన వారు ఫిబ్రవరి 4 నుంచి ఏడో తేదీ వరకు పంజాబ్ రాష్ట్ర లూథియానాలో జరగనున్న అఖిల భారత జూనియర్, మాస్టర్ , ఫిజికల్ చాలెంజ్ బాడీ బిల్డింగ్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులుగా వెళతారని తెలిపారు.

కో... 'ఢీ'లా...

- కోర్టు ఉత్తర్వులతో ఉలిక్కిపడ్డ పందెం నిర్వాహకులు
- డీలా పడ్డ ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు
- అయినా ఆగేదిలేదంటూ తెరవెనుక ప్రయత్నాలు
- అదుపు చేసే ప్రయత్నంలో పోలీసులు



ఢీ కొడుతున్న పందెం కోళ్లు

అమలాపురం టౌన్:

ప్రతి సంక్రాంతికి కోడి పందేలను అడ్డుకుంటామని పోలీసులు హెచ్చరించడం... పందెం నిర్వాహకులు వాటిని ఖాతరు చేయకుండా బరి తెగించడం షరా మామూలైపోయింది. మధ్య మధ్యలో కొందరు జంతు, పక్షి ప్రేమికులు పందేలను నిలువరించాలని కోర్టుల్లో రిట్‌లు వేయడం...కోర్టులు ఆంక్షలు విధించడం...అందుకు అనుగుణంగా పోలీసులు చర్యలు చేపట్టినా రాజకీయ అండదండలతో పందేలు యథేచ్ఛగా సాగిపోవడం కూడా సాధారణమైంది. కోడి పందేలపై ఈసారి హైకోర్టు సీరియస్ కావడమే కాకుండా పందేలు నిర్వహించే ప్రజాప్రతినిధులకు చురకలు వేసింది. అసలు పందేలు జరగకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారో చెప్పాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, ఎస్పీలను హైకోర్టు ఆదేశించడం...ఎక్కడైనా పందేలు జరిగితే అందుకు సీఎస్, డీజీపీలే బాధ్యత వహించాలని హెచ్చరించిందంటే ఈసారి పందేలపై ఆంక్షలు ఆషామాషీగా ఉండవని తేటతెల్లమవుతోంది. దీంతో కోడి పందేలకు వేదికలైన ఉభయ గోదావరి జిల్లాల్లో పందేలు దగ్గరుండి ఆడించే ప్రజాప్రతినిధులు ఒకింత ఉలిక్కిపడ్డారు. ఈసారి సంక్రాంతి సరదాలు ఉండవేమోనని డీలా పడుతున్నారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగల మూడు రోజులు గోదావరి జిల్లాల్లో దాదాపు 25 చోట్ల భారీ బరులు ఏర్పడి సుమారు రూ.10 కోట్ల మేర పందేలు జరగడం ఆనవాయితీగా వస్తోంది. సంప్రదాయం కోణంలో ఆడితీరుతామని, వీటిని ఆపేది లేదని ప్రజాప్రతినిధులు, పందేల నిర్వాహకులు శాంతి భద్రతల కోణంలో పోలీసులు పందేల అదుపు కోసం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మధ్యలో సంప్రదాయాల ముసుగులో మూగ జీవాలను హింసించడం సరికాదని సామాజిక స్వచ్ఛంద సంస్థలు కోర్టులను ఆశ్రయించి తమవంతు అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ ముక్కోణపు పోరాటంలో ప్రతి సంక్రాంతికి చివరకు 'కోడే' గెలుస్తోంది. ఖాకీలే ఓడిపోతున్నారు. కోర్టు ఆదేశాలు అమలు కావడం లేదు. అయితే ఈసారి హైకోర్టు పందేలపై సీరియస్ అయిన తీరు రాష్ట్ర ప్రభుత్వమే ఆలోచనలో పడింది. పందేలను ప్రోత్సహించే కొందరు ఎమ్మెల్యేలు, రాజకీయ నేతలు ఒకింత వెనకడుగు వేసే పరిస్థితి అనివార్యమయ్యేలా ఉంది. అయితే పందెం నిర్వాహకులు మాత్రం కోర్టు ఆదేశాలు 'షరా మామూలే'నని... తాము పందేలను ఆపేది లేదని... పందేల బరుల తయారీకి సంసిద్ధమవుతున్నారు. జిల్లాలో ముఖ్యంగా కోనసీమ కోడి పందేలకు పెట్టింది పేరు. కోనసీమలో ఓ ఎమ్మెల్యే 'అన్నీ తానై' భారీ కోడి పందేల బరిని రూపొందించి ఉభయ గోదావరి జిల్లా స్థాయిలో పందేలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ బరిలో పందేలు తిలకించేందుకు జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా రావడం పరిపాటే. కోనసీమలో ఐ.పోలవరం, మలికిపురం, కొత్తపేట, రావులపాలెం, సఖినేటిపల్లి, అంబాజీపేట, అల్లవరం, ఉప్పలగుప్తం, కాట్రేనికోన ఇలా పలు మండలాల్లో కోడి పందేల బరులు వెలుస్తాయి. ఒక్క కోనసీమలోనే సంక్రాంతి మూడు రోజులు రూ.4 కోట్ల వరకూ పందేలు జరుగుతాయి. ఒక మెట్ట ప్రాంతంలో సామర్లకోట, పెద్దాపురం మండలాల్లో కూడా 'సై' అంటున్నారు. సాక్షాత్తు రాష్ట్ర హోంశాఖ మంత్రి జిల్లాకు చెందిన వారైనప్పటికీ గత మూడేళ్లలో పరోక్ష సంకేతాలతో పందేలు యథావిధిగానే సాగిపోయాయి.

పోలీసులకు భరోసా ఇస్తున్న హైకోర్టు వ్యాఖ్యలు...

జిల్లాలో ప్రతి సంక్రాంతి ముందూ పోలీసు ఉన్నతాధికారులు కోడి పందేలకు ఎలాంటి అనుమతులు లేవని...చట్టరీత్యా నేరమని...ఎక్కడ పందేలు నిర్వహించినా కఠిన చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించేవారు. అయితే ప్రభుత్వ పెద్దల నుంచే సంక్రాంతి మూడు రోజులు చూసీచూడనట్లు వదలేయమని పరోక్ష సంకేతాలు ఇవ్వడంతో పోలీసులు ప్రేక్షక పాత్రకు పరిమితమైపోతున్నారు. కానీ ఈసారి కోర్టు ఆదేశాలను కారణం చూపుతూ జిల్లాలో పందేలపై ఉక్కుపాదం మోపాలని సిద్దమవుతోంది. ఇప్పటికే అన్ని పోలీసు స్టేషన్లకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

Praja Sankalpa Yaatra

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీదవాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్లపల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రజా సంకల్ప యాత్ర

రైతు బతుకుల్లో...
పాలు పొంగిస్తా!



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్నా.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి